# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 291, | పేజీలు -12 | బుధవారం - 27 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,







భారత్ పై అమెరికా భారీ టారిఫ్ లు...

## ఆ రెండు దేశాలకు లాభదాయకం



భారత ఎగుమతులపై అమెరికా భారీ సుంకాల విధింపు

ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్న 50 శాతం టారిఫ్‌లు

చైనా, వియత్నాం వంటి దేశాలకు లాభం చేకూరే అవకాశం

భారత్‌లో సుజుకీ మెగా ప్లాన్...

## రూ. 70,000 కోట్ల భారీ పెట్టుబడులు

రాబోయే ఐదారు సంవత్సరాల్లో ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడి



తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ 'ఈ-విటారా'ను ప్రారంభించిన ప్రధాని మోదీ

గుజరాత్‌లోనే తయారీ..

100కి పైగా దేశాలకు 'ఈ-విటారా' ఎగుమతి

సముద్రంలో శత్రువులకు చెక్..

## నౌకాదళంలోకి రెండు స్వదేశీ యుద్ధనౌకలు

భారత నౌకాదళంలో చేరిన ఐఎన్ఎస్ హిమగిరి, ఉదయగిరి యుద్ధనౌకలు



ఒకేరోజు రెండు ప్రధాన యుద్ధనౌకల జలప్రవేశం ఇదే తొలిసారి

75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం

## కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా...

### పీసీసీ చీఫ్ ఒక గజినీ: బండి సంజయ్



- బీజేపీ ఎంపీల గెలుపుపై దొంగ ఓట్ల ఆరోపణలను ఖండించిన బండి సంజయ్
- ఆరు గ్యారంటీల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్న
- కరీంనగర్‌లో ఒకే మైనారిటీ ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని ఆరోపణ

## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..

# ఇక మనమే గ్లోబల్ హబ్

### అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం

- ★100 దేశాలకు 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులు ప్రారంభం
- ★క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్న ప్రధాని
- ★భారత్‌లో బ్యాటరీల తయారీ కోసం మూడు జపాన్ కంపెనీల భాగస్వామ్యం
- ★పెట్టుబడుల కోసం రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ ★పడాలని మోదీ పిలుపు
- ★సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలపై ఇకపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్న ప్రధాని



ఢిల్లీ: ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని మిగతా.. 2లో






## ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- విద్యాభివృద్ధికి ప్రైవేటు సంస్థలు కలిసి రావాలి
- మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం ఉంటుంది
- రాబోయే 50, 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రజా ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తోంది



## ఖైరతాబాద్ గణేశుడి తొలి పూజలకు సీఎం, గవర్నర్

### ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి ఆహ్వానించిన ఉత్సవ కమిటీ..

హైదరాబాద్/ఖైరతాబాద్,: ఖైరతాబాద్‌లో విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ముస్తాబైన స్వామి వారికి చవితి పండుగ రోజున తొలి పూజలను సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సైతం పూజలకు హాజరు కానున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. సోమవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్ నేతృత్వంలో ప్రతినిధులు సీఎంను ఆయన నివాసంలో కలి'ట ఆహ్వాన పత్రికను అందజేశారు. తొలిరోజు పూజలకు హాజరవుతానని సీఎం హామీ ఇచ్చినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## మర్యాద తగ్గిందో జాగ్రత్త.. ప్రపంచ దేశాలకు ట్రంప్ వార్నింగ్

మాకు మర్యాద ఇవ్వకుంటే వడ్డింపులు తప్పవన్న అమెరికా అధ్యక్షుడు



చైనా కంపెనీలను ప్రోత్సహిస్తున్నాయని పలు దేశాలపై ఆరోపణలు

అమెరికా చిప్ ఎగుమతులపై భారీగా పన్నులు విధిస్తున్నాయని ఫైర్



## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు.. 'కాళేశ్వరం' నివేదికపై చర్చ!

- సభ ముందుకు జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ కాళేశ్వరం నివేదిక
- ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం
- అసెంబ్లీలో చర్చించాకే కాళేశ్వరం అవకతవకలపై చర్యలని కోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు

దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు ఆరోపణలు

కూటమి సర్కారుపై షర్మిల విమర్శలు

రీ-వెరిఫికేషన్ పేరుతో అర్హులను వేధిస్తున్నారని ఆరోపణ

బోగస్ పెన్షన్ల ఏరివేతను స్వాగతిస్తున్నామన్న షర్మిల

అనర్హుల జాబితాను మరోసారి పరిశీలించాలని ప్రభుత్వానికి డిమాండ్




అమరావతి: దివ్యాంగుల పెన్షన్ల రీ-వెరిఫికేషన్ పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను వేధిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. అనర్హులను ఏరివేసే నెపంతో, అర్హులైన దివ్యాంగుల పింఛన్లను సైతం తొలగించి వారి పొట్టకొట్టాలని చూడటం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల మానవత్వంలేదంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా మిగతా.. 2లో

## నేడు వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం!

బలపడుతున్న ఉపరితల ఆవర్తనం

ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో వర్షాలు



ఉపరితల ఆవర్తనంతో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో ఇప్పటికే పలుచోట్ల భారీ వర్షాలు

## రొటీన్ సమావేశాలు వద్దు..

# ప్రజల కోసం పనిచేయండి

: బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

బ్యాంకర్ల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి

సీజన్ చివర్లో రైతులకు రుణాలిస్తే ఏం ప్రయోజనమని ప్రశ్న

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని హితవు



అమరావతి: కేవలం సమావేశాలు నిర్వహించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని... బ్యాంకులు తమ నిర్ణయాలను ప్రజలు, రైతులు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో మాట్లాడుతూ, బ్యాంకర్లు తమ పనితీరును మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. మిగతా.. 2లో

## అలా చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుంది: సుప్రీంకోర్టు

తీర్పుల వెల్లడిలో జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన



న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని వ్యాఖ్య

మూడు నెలల్లో తీర్పు ఇవ్వకపోతే సీజే దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం

అప్పటికీ ఆలస్యమైతే కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచన

అలహాబాద్ హైకోర్టులో ఏడాదిగా తీర్పు పెండింగ్‌పై తీవ్ర ఆశ్చర్యం

అన్ని హైకోర్టులకు ఈ ఆదేశాలు పంపాలని రిజిస్ట్రార్లకు ఉత్తర్వులు

## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు..

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 30 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనుంది. దాదాపు ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశాల్లో కాళేశ్వరం నివేదికపైనే ప్రధానంగా చర్చ జరగనుండటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. అయితే, ఈ నివేదికను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. విచారణ సందర్భంగా, అసెంబ్లీలో నివేదికపై చర్చ జరిపిన తర్వాతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరఫున కోర్టుకు స్పష్టం చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఒకవేళ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఐదు వారాలకు వాయిదా వేసింది.

## కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా.. పీసీసీ చీఫ్ ఒక గజినీ: బండి సంజయ్

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు నిరాధారమని, కరీంనగర్‌తో పాటు 8 నియోజకవర్గాల ప్రజలను అవమానించారని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని వ్యక్తి దొంగ ఓట్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. "గతంలో నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పుడు, ఒక బీసీగా స్పందించాలని చెప్పిన మహేశ్ గౌడ్, ఇప్పుడు నేను బీసీని కాదని చెప్పడం విడ్డూరం. ఆయన్ను చూస్తే నాకు గజినీ సినిమా గుర్తుకొస్తోంది" అంటూ ఎద్దేవా చేశారు. దొంగ ఓట్ల గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు, జగిత్యాలలో జరిగిన ఓట్ల చోరీ గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బండి సంజయ్ దుయ్యబట్టారు. "మహిళలకు ఇస్తామన్న రూ. 2,500, పెంచుతామన్న పింఛన్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, స్కూటీలు ఎక్కడికి పోయాయి రేవంత్ రెడ్డి?" అని నిలదీశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని, త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ నేతలను రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు నయా పైసా కూడా విడుదల చేయలేదని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్‌లోని కొన్ని మైనారిటీ ఇళ్లలో ఒక్కో ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మం, సనాతన ధర్మం కోసం బీజేపీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. "భైంసాలో హిందువుల ఇళ్లను తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెస్ నేతలు ఎక్కడికి పోయారు? హిందూ పండుగలకు గల్లీలో సౌండ్ పెట్టొద్దని చెప్పడం దుర్మార్గం" అని మండిపడ్డారు. యూపీఏ హయాంలోనే దేశంలోకి రోహింగ్యాలు పెద్ద ఎత్తున ప్రవేశించారని, టోపీలు పెట్టుకుని డ్రామాలు ఆడేది కాంగ్రెస్ నేతలేనని ఆయన విమర్శించారు.

## మర్యాద తగ్గిందో జాగ్రత్త.. ప్రపంచ దేశాలకు ట్రంప్ వార్నింగ్

అమెరికా: అమెరికాకు మర్యాద ఇవ్వని దేశాలపై టారిఫ్ లు విధించే విషయంలో వెనక్కి తగ్గబోనని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అగ్రరాజ్యంలోని పలు చిప్ కంపెనీలు పట్ల విదేశాల్లో తీవ్ర వివక్ష కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ట్రూత్ సోషల్' లో తాజాగా ఓ పోస్టు పెట్టారు. అమెరికాకు చెందిన చిప్ కంపెనీల ఎగుమతులపై వివిధ దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. అదే సమయంలో చైనా కంపెనీల పట్ల అవే దేశాలు ఉదారంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఈ వివక్షకు ఇక ముగింపు పలకాలని హెచ్చరించారు. అమెరికా పట్ల కనీస మర్యాద చూపకుండా తమ కంపెనీలపై భారీగా పన్నులు వేస్తున్న సుంకాలను వెంటనే సవరించాలని సూచించారు. లేనిపక్షంలో అమెరికా అధ్యక్షుడిగా ఆయా దేశాలపై భారీ మొత్తంలో టారిఫ్ లు విధిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. తమ దేశానికే ప్రత్యేకమైన అత్యున్నత సాంకేతికత, చిప్ ల ఎగుమతిపై ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు. అమెరికా, అమెరికన్ కంపెనీలు ఇకపై ప్రపంచ దేశాలకు పిగ్గీ బ్యాంక్ లా ఉండబోవని ట్రంప్ స్పష్టం చేశారు.

## అలా చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుంది: సుప్రీంకోర్టు

ఢిల్లీ: దేశంలోని పలు హైకోర్టుల్లో తీర్పులు వెలువరించడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విచారణ ముగిసి, తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత నెలలు, సంవత్సరాల తరబడి వెలువరించకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు అత్యున్నత న్యాయస్థానం కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై ఏదైనా కేసులో తీర్పును రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ గడువులోగా తీర్పు రాకపోతే, సంబంధిత హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని, సంబంధిత బెంచ్‌ను రెండు వారాల్లోగా తీర్పు ఇవ్వాలని కోరాలని సూచించింది. ఆ గడువులోగా కూడా తీర్పు రాకపోతే, ఆ కేసును విచారణ కోసం మరో బెంచ్‌కు బదిలీ చేయాలని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అలహాబాద్ హైకోర్టులో 2008 నాటి ఒక క్రిమినల్ అప్పీల్‌కు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో విచారణ ముగిసి ఏడాది కావస్తున్నా తీర్పు వెలువడకపోవడం "తీవ్ర దిగ్భ్రాంతికరం, ఆశ్చర్యకరం" అని ధర్మాసనం పేర్కొంది. చాలా హైకోర్టులలో తీర్పుల జాప్యంపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలకు సరైన యంత్రాంగం లేకపోవడం కూడా సమస్యను తీవ్రతరం చేస్తోందని అభిప్రాయపడింది. ప్రతి నెలా రిజర్వ్‌లో ఉండి, తీర్పు వెలువడని కేసుల జాబితాను రిజిస్ట్రార్ జనరల్స్ తప్పనిసరిగా చీఫ్ జస్టిస్‌కు అందించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. తమ తీర్పు ప్రతిని దేశంలోని అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌కు పంపి, ఈ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

### భారత్‌పై అదనంగా మరో 25 శాతం సుంకాలు.. అమెరికా నోటీసు జారీ

భారతదేశం నుండి వచ్చే దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకాలను విధిస్తూ అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసు జారీ చేసింది. కొత్త సుంకాలు ఆగస్టు 27న అర్ధరాత్రి 12:01 నుండి అమల్లోకి వస్తాయి. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం జారీ చేసిన ఈ నోటీసులో, ఆగస్టు 6న సంతకం చేయబడిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు 14329ని సుంకాలు అమలు చేస్తున్నాయని పేర్కొంది. "రష్యన్ ఫెడరేషన్ ప్రభుత్వం అమెరికాకు చేస్తున్న బెదిరింపులకు" ప్రతిస్పందించాలని ఆ ఉత్తర్వు యూఎస్ ఏజెన్సీలను ఆదేశించింది. ఆ విధానంలో భాగంగా భారతదేశం కొత్త సుంకాలకు లక్ష్యంగా పెట్టుకుంది. నోటీసు అనుబంధంలో జాబితా చేయబడిన విస్తృత శ్రేణి భారతీయ ఉత్పత్తులకు ఈ సుంకాలు వర్తిస్తాయి. గడువు ముగిసిన తర్వాత ఉపయోగం కోసం వచ్చే లేదా గిడ్డంగులనుండి బయటకు తీసుకెళ్లే ఏవైనా వస్తువులకు ఈ సుంకాలు వర్తిస్తాయి. ఒప్పందం కుదరకపోతే రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై అదనపు సుంకాలు విధించవచ్చని లేదా మాస్కోపై అదనపు ఆంక్షలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సంకేతాలిచ్చారు. ఎటువంటి పురోగతి సాధించకపోతే రాబోయే వారాల్లో "చాలా పెద్ద పరిణామాలు" ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇప్పటివరకు, చైనాతో సహా రష్యన్ చమురు కొనుగోలుదారులపై ఇలాంటి చర్యలను విధించకుండా అమెరికా తప్పించుకుంది. ఈ ఏడాది ఆగస్టులో, ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు, భారతదేశం నుండి వచ్చే వస్తువులపై మొత్తం సుంకాన్ని 50 శాతానికి పెంచారు, న్యూఢిల్లీ రష్యా చమురు కొనుగోలును కొనసాగించినందుకు జరిమానాగా. భారత అధికారులు ద్వితీయ సుంకాలు అని పిలవబడే వాటిని "అన్యాయం, అసమంజసమైనవి" అని విమర్శించారు. అదే సమయంలో శాంతి చర్చలలో పురోగతి పెరిగిన సుంకాల అవసరాన్ని తొలగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి తాను చేయగలిగినదంతా చేస్తామని భారతదేశం పునరుద్ఘాటించింది. మొత్తం సుంకాలను 50 శాతానికి పెంచిన అమెరికా చర్యను "చాలా దురదృష్టకరం" అని అభివర్ణించింది. వాషింగ్టన్ ఆర్థిక ఒత్తిడిని లెక్క చేయకుండా తన ప్రభుత్వం ఒక మార్గాన్ని కనుగొంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం అన్నారు. "ఎంత ఒత్తిడి వచ్చినా, దానిని తట్టుకునే శక్తిని పెంచుకుంటూనే ఉంటాం. నేడు ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ గుజరాత్ నుండి చాలా శక్తిని పొందుతోంది. దీని వెనుక రెండు దశాబ్దాల కృషి ఉంది..." అని అహ్మదాబాద్‌లో జరిగిన ఒక బహిరంగ ప్రసంగంలో ప్రధాని మోదీ అన్నారు.

## అమిత్ షా ప్రకటనపై 18 మంది మాజీ న్యాయమూర్తుల ఆక్షేపణ

దిల్లీ: 2011నాటి 'సల్వాజుడుం' తీర్పునకు సంబంధించి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాచేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని 18 మంది విశ్రాంత న్యాయమూర్తులు సోమవారం పేర్కొన్నారు. వ్యక్తిగతంగా అవమానపరిచే వ్యాఖ్యలు చేయడం మానాలని వారు హితవు పలికారు. మావోయిస్టులపై పోరాటంలో గిరిజన యువకుల్ని ప్రత్యేక పోలీసు అధికారులుగా ఉపయోగించుకున్న "సల్వాజుడుం" దళం.. చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమైనదని.. దాన్ని రద్దుచేయాలని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్.ఎస్.నిజ్జర్‌తో కూడుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం 2011 జులైలో తీర్పునిచ్చింది. ఆ తీర్పుపై దేశంలోనే ఉన్నతమైన రాజకీయ పదవిలో ఉన్న వ్యక్తి పక్షపాతంతో కూడుకున్న వ్యాఖ్యలు చేయడం న్యాయమూర్తులపై చెడు ప్రభావం చూపుతుందని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ మదన్ బి.లోకుర్ తదితరులతో కూడిన 18 మంది న్యాయమూర్తుల బృందం పేర్కొంది. వివిధ హైకోర్టుల్లో పనిచేసి రిటైరైన న్యాయమూర్తులు సి.ప్రవీణ్ కుమార్, ఎ.గోపాల్ రెడ్డి తదితరులతో పాటు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు ముగ్గురు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

## ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

హైదరాబాద్: విద్యా రంగ అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు ప్రభుత్వంతో కలిసి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేట్ సంస్థ విద్యా రంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ పుస్తకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం ఉంటుందన్నారు. రాబోయే 50, 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రజా ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తోందని తెలిపారు. యువత కోసం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్‌ను రూపొందించామని తెలిపారు.కోఠి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి రూ.500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని భట్టి వివరించారు.

## నేడు వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం!

అమరావతి : వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం బలపడనుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఉపరితల ఆవర్తనంతో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో ఇప్పటికే పలుచోట్ల భారీ వర్షాలు పడుతుండగా మరో మూడు రోజులు అవి కొనసాగుతాయని పేర్కొంది. దీంతోపాటు కోస్తాంధ్ర, రాయలసీమల్లోనూ అక్కడక్కడ వానలు పడే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. శ్రీకాకుళం జిల్లా నందిగం మండలం మదనపురంలో 3.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అదే మండలంలోని నందిగంలో 2.7 సెంటీమీటర్ల వర్షం పడింది. పార్వతీపురం జిల్లా గుమ్మలక్ష్మీపురం, శ్రీకాకుళం జిల్లా పాలకొండలో రెండు సెంటీమీటర్ల వర్షం కురిసింది. వచ్చే మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది. బుధవారం విశాఖపట్నం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది. సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున ఈ నెల 27 వరకూ ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ అధికారులు హెచ్చరించారు.

## భారత్ పై అమెరికా భారీ టారిఫ్ లు... ఆ రెండు దేశాలకు లాభదాయకం

ఢిల్లీ: అమెరికా తీసుకున్న టారిఫ్ ల పెంపు నిర్ణయం భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ కాగా, అదే సమయంలో చైనా, వియత్నాం వంటి ఇతర ఆసియా దేశాలకు భారీగా లాభం చేకూర్చే అవకాశం కనిపిస్తోంది. భారతదేశం నుంచి దిగుమతి అయ్యే పలు కీలక వస్తువులపై 50 శాతం మేర సుంకాలు (టారిఫ్‌లు) విధించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి (ఆగస్టు 27) నుంచి అమలులోకి రానుంది. ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారుతుందని, ఇదే సమయంలో అమెరికా మార్కెట్‌లో భారత్ స్థానాన్ని ఇతర దేశాలు ఆక్రమించుకునేందుకు మార్గం సుగమం చేస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) తన నివేదికలో హెచ్చరించింది. భారత్‌పై విధించిన ఈ సుంకాల వల్ల అమెరికా మార్కెట్‌లో ఏర్పడే ఖాళీని అందిపుచ్చుకోవడానికి చైనా, వియత్నాం, మెక్సికో, టర్కీ, పాకిస్థాన్ వంటి దేశాలు సిద్ధంగా ఉన్నాయని జీటీఆర్ఐ స్పష్టం చేసింది. ఆయా దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు... భారత్ తో పోల్చితే చాలా తక్కువ అని చెప్పాలి . ముఖ్యంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ఫర్నిచర్ వంటి రంగాల్లో భారత ఎగుమతులు దెబ్బతినడం వల్ల, ఆయా ఉత్పత్తుల సరఫరా కోసం అమెరికా ఈ దేశాల వైపు చూసే అవకాశం ఉందని విశ్లేషించింది. దీంతో, భారత్ నష్టపోతున్న మార్కెట్ వాటాను ఈ దేశాలు సులభంగా దక్కించుకునే ప్రమాదం పొంచి ఉంది.

భారత ఎగుమతులపై పెను ప్రభావం

ఈ కొత్త టారిఫ్‌ల ప్రభావం సుమారు 60.2 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులపై నేరుగా పడనుంది. భారతదేశం నుంచి అమెరికాకు వెళ్లే మొత్తం ఎగుమతుల్లో ఇది 66 శాతం కావడం గమనార్హం. దీని పర్యవసానంగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 86.5 బిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికాకు భారత ఎగుమతులు, 2026 ఆర్థిక సంవత్సరం నాటికి 49.6 బిలియన్ డాలర్లకు పడిపోవచ్చని జీటీఆర్ఐ అంచనా వేసింది. అంటే, కేవలం ఏడాది వ్యవధిలో ఏకంగా 43 శాతం క్షీణత నమోదు కావచ్చని హెచ్చరించింది. ముఖ్యంగా కార్మికులపై ఆధారపడిన వస్త్ర, కార్పెట్లు, ఫర్నిచర్ వంటి రంగాల్లో ఎగుమతులు 70 శాతం వరకు పడిపోయే ప్రమాదం ఉందని, ఇది లక్షలాది ఉద్యోగాలపై ప్రభావం చూపవచ్చని ఆ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది.

జీడీపీ వృద్ధికి గండి

ఈ ఎగుమతుల తగ్గుదల ప్రభావం దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటుపైనా స్పష్టంగా కనిపించనుంది. 2026 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి రేటు సాధారణ పరిస్థితుల్లో 6.5% ఉంటుందని అంచనా వేయగా, ఈ టారిఫ్‌ల దెబ్బకు అది 5.6 శాతానికి పరిమితం కావచ్చని జీటీఆర్ఐ తెలిపింది. అంటే, దాదాపు 0.9 శాతం పాయింట్ల వృద్ధిని కోల్పోవాల్సి వస్తుంది. అమెరికా ఇప్పటికీ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయినప్పటికీ, ఈ కొత్త పరిణామాలు భారత ఆర్థిక వ్యవస్థ పోటీతత్వానికి, ప్రపంచ సరఫరా గొలుసులో స్థానానికి పెను సవాలుగా మారాయి. ఈ నష్టాన్ని నివారించేందుకు భారత్ తక్షణ వ్యూహాత్మక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్‌లో సుజుకీ మెగా ప్లాన్... రూ. 70,000 కోట్ల భారీ పెట్టుబడులు

ఢిల్లీ: ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం, జపాన్‌కు చెందిన సుజుకీ మోటార్ కార్పొరేషన్ భారత్‌లో భారీ పెట్టుబడులకు సిద్ధమైంది. రాబోయే ఐదారు సంవత్సరాల్లో దేశంలో ఏకంగా రూ. 70,000 కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు మంగళవారం ప్రకటించింది. ఈ పెట్టుబడులతో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, కొత్త మోడల్ కార్లను పరిచయం చేయడం ద్వారా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్ అయిన భారత్‌లో తమ అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. గుజరాత్‌లోని హన్సల్‌పూర్ ప్లాంట్‌లో మారుతీ సుజుకీ తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ 'ఈ-విటారా'ను ఆవిష్కరించింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలి బ్యాచ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకీ ఈ కీలక ప్రకటన చేశారు. 'ఈ-విటారా' కారును పూర్తిగా గుజరాత్‌లోని ప్లాంట్‌లోనే తయారు చేసి, ఇక్కడి నుంచే జపాన్‌తో సహా 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తొలి షిప్‌మెంట్ పిపావావ్ పోర్ట్ నుంచి యూకే, జర్మనీ, ఫ్రాన్స్ వంటి యూరోపియన్ దేశాలకు బయలుదేరనుంది. గుజరాత్ ప్లాంట్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతున్నామని, ఏటా 10 లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యంతో దీనిని అభివృద్ధి చేస్తున్నామని తోషిహిరో సుజుకీ వివరించారు. భారతదేశ ప్రగతిలో గత నాలుగు దశాబ్దాలుగా భాగస్వామిగా ఉన్నందుకు గర్వంగా ఉందని, 'వికసిత భారత్' లక్ష్యానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన అన్నారు. 'ఈ-విటారా' ఆవిష్కరణతో పాటు, 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో మరో కీలక ముందడుగు పడింది. భారత్‌లోనే తొలిసారిగా లిథియం-అయాన్ బ్యాటరీల ఉత్పత్తిని కూడా సుజుకీ ప్రారంభించింది. ముడి పదార్థాలు, కొన్ని సెమీకండక్టర్లు మినహా మిగిలిన భాగాలన్నీ దేశీయంగానే తయారు చేయనున్నారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు హైబ్రిడ్, ఇథనాల్, బయోగ్యాస్ వంటి విభిన్న ఇంధనాలతో నడిచే వాహనాలను తయారు చేస్తామని కంపెనీ తెలిపింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే, మంగళవారం మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ షేరు ధర 1.04 శాతం పెరిగి రూ. 14,608.10 వద్ద ట్రేడ్ అయింది.

## బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో మేధోమథనం

న్యూఢిల్లీ, : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై ప్రభుత్వం స్పష్టతకు వచ్చింది. రాజకీయ పోరాటంతో పాటు న్యాయ పోరాటం సైతం చేయాలని నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఈ అంశంపై వేసిన మంత్రుల కమిటీ సోమవారం ఢిల్లీకి చేరుకున్నారు. సాయంత్రం న్యాయ నిపుణుడు, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ సింఘ్వీతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీనియర్ నేతలు కేశవరావు, వి.హనుమంతరావు, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్రి అనిల్ భేటీ అయ్యారు. కుల గణనపై నిపుణుల కమిటీ చైర్మన్, ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, ఈరావత్రి అనిల్, వినయ్ కుమార్ కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని, అంతకంటే ముందు రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించిన అంశంపై ఇరువురితో చర్చించారు. బీసీలకు రిజర్వేషన్ల అమలు అధికారికంగా చేసే వెసులుబాటు లేకపోతే ఏ విధంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి? పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తే ఎలా ఉంటుంది? అనే అంశంపై చర్చించారు. రాష్ట్రపతి, గవర్నర్ కాలయాపనపై సుప్రీంను ఆశ్రయిస్తే? విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మార్చి 17న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులూ ఐదు నెలలుగా రాష్ట్రపతి వద్దనే పెండింగ్‌లో ఉండటంపై చర్చించారు. రాష్ట్రపతి, గవర్నర్‌ల కాలయాపనపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఎలా ఉంటుందని సింఘ్వీతో చర్చించారు. రాష్ట్రాలు పంపిన బిల్లులపైన 90 రోజుల్లోగా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్ బీసీ రిజర్వేషన్ల బిల్లులకూ వర్తిస్తుందా? అనే అంశంపైనే ప్రధానంగా చర్చించారు. సుప్రీంకోర్టుకు వెళితే ఆ కారణం చూపి, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు హైకోర్టును గడువు కోరే అవకాశం పైనా చర్చలు జరిగాయి. సభలో బీసీ బిల్లులపై తీర్మానం పెట్టి ఆమోదించి, దాని ఆధారంగా జీవో తేవొచ్చా అనేదీ చర్చించారు. పార్టీ పరంగా



బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో స్థానిక ఎన్నికలపై ముందుకు వెళుతూనే బిల్లుల ఆమోదం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించడం అనేదే ఖాయంగా కనిపిస్తోంది. ఆగస్ట్ 28 లోగా మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి. 29న మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలి. ఢిల్లీలో సోమవారం సమావేశంతో ఈ అంశంపై ఏం చేయాలన్న దానిపై స్పష్టత వచ్చినట్లు సమాచారం.

కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, భట్టి భేటీ

కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, భట్టి, ఉత్తమ్, పొంగులేటి, పొన్నం భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, మంత్రివర్గ విస్తరణ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చర్చించారు. మంగళవారం ఉదయమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు బిహార్ వెళ్లనున్నారు. రాహుల్‌గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మంత్రులు పాల్గొంటారు.

## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం.. ఇక మనమే గ్లోబల్ హబ్

క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు. భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రొటీన్ సమావేశాలు వద్దు.. ప్రజల కోసం పనిచేయండి

బ్యాంకర్లు తమ పనితీరును మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే సగం కాలం గడిచిపోయిందని, ఈ సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన బ్యాంకులు సీజన్ చివరిలో రుణాలు మంజూరు చేస్తే ప్రయోజనం ఉండదని చంద్రబాబు అన్నారు. "రైతులకు అవసరమైనప్పుడు రుణాలు, ఇతర ఇన్‌పుట్‌లు అందించాలి. కాలం దాటిపోయాక ఇచ్చే రుణాలతో వారికి ఉపయోగం శూన్యం" అని ఆయన చెప్పారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకులు కూడా కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని, నూతన సంస్కరణలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా వంటి దేశాలకు సవాలు విసిరేలా ఎదుగుతోందని, ఈ అభివృద్ధిలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కీలక పాత్ర పోషించాలన్నారు. సంపద సృష్టితో పాటు పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. 2047 నాటికి భారత్‌ను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలన్న లక్ష్యంలో భాగంగా బ్యాంకులు సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ, గ్రామీణ బ్యాంకింగ్ సేవలపై సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌కు గానూ రూ.1,80,540 కోట్ల రుణ లక్ష్యం కాగా, జూన్ నాటికి రూ.94,666 కోట్లు మంజూరు చేసినట్లు బ్యాంకర్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్లు, ఎంఎస్‌ఎంఈ రంగానికి రూ.49,831 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.5,937 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు. వీటితో పాటు విద్యా రంగానికి రూ.252 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.1,146 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదు




ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ, "బోగస్ పెన్షన్లను గుర్తించి, దొంగ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్న వారిని ఏరివేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది. అలాంటిసర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఆ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. రీ-వెరిఫికేషన్ పేరుతో ఏళ్ల తరబడి పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న నిజమైన వికలాంగులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు" అని అన్నారు. ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన 1.20 లక్షల మందిలో అత్యధికులు అర్హులే ఉన్నారని తమకు సమాచారం అందిందని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన అనర్హుల జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. "వికలాంగుల జీవితాలతో రాజకీయాలు చేయడం తగదు. ప్రభుత్వం వారి పట్ల మానవత్వంతో వ్యవహరించాలి. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని ఆమె హితవు పలికారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే జోక్యం చేసుకోవాలని షర్మిల కోరారు. అర్హులుగా తేలిన వారి పెన్షన్లను వెంటనే పునరుద్ధరించి, వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె డిమాండ్ చేశారు.

## సముద్రంలో శత్రువులకు చెక్.. నౌకాదళంలోకి రెండు స్వదేశీ యుద్ధనౌకలు

ఢిల్లీ: భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానం మరోసారి తన సత్తాను చాటింది. దేశీయంగా నిర్మించిన రెండు అత్యాధునిక నీలగిరి-క్లాస్ స్టెల్త్ యుద్ధనౌకలు 'ఐఎన్ఎస్ హిమగిరి', 'ఐఎన్ఎస్ ఉదయగిరి' మంగళవారం నౌకాదళంలోకి ప్రవేశించాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఈ రెండు యుద్ధనౌకలను లాంఛనంగా ప్రారంభించారు. దేశంలోని రెండు వేర్వేరు ప్రతిష్ఠాత్మక షిప్‌యార్డ్‌ల నుంచి ఒకేసారి రెండు ప్రధాన యుద్ధనౌకలను ప్రారంభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రాజెక్ట్ 17 ఆల్ఫా (పీ-17ఏ)లో భాగంగా ఈ యుద్ధనౌకలను నిర్మించారు. ఇందులో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను, సాంకేతికతను వినియోగించారు. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిదర్శనమని అధికారులు తెలిపారు. ఐఎన్ఎస్ హిమగిరిని కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) నిర్మించగా, ఐఎన్ఎస్ ఉదయగిరిని ముంబైలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ (ఎండీఎల్) తయారుచేసింది. ఈ రెండు నౌకలు ఒకేసారి దళంలోకి చేరడం, దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యం ఎంతగా పెరిగిందో తెలియజేస్తోందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకలు తూర్పు నౌకాదళంలో సేవలు అందించనున్నాయి. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న చైనా ప్రాబల్యాన్ని, వారి 'ముత్యాల హారం' వ్యూహాన్ని అడ్డుకోవడంలో ఈ యుద్ధనౌకలు కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. ఈ నౌకల చేరికతో భారత నౌకాదళ యుద్ధ సన్నద్ధత మరింత పెరిగింది.

నౌకల ప్రత్యేకతలివే..

సుమారు 6,700 టన్నుల బరువు, 149 మీటర్ల పొడవు ఉండే ఈ నౌకలు గంటకు 28 నాట్ల (సుమారు 52 కిలోమీటర్లు) వేగంతో ప్రయాణించగలవు. వీటిలో అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీని వాడటం వల్ల శత్రువుల రాడార్లకు సులభంగా చిక్కవు. బరాక్-8, బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులు, 76 ఎంఎం గన్ లతో వీటిని శక్తిమంతం చేశారు. అంతేకాదు, టార్పెడోలను ఎదుర్కొనే మారీచ్ వంటి పటిష్ఠ వ్యవస్థలను వీటిపై మోహరించారు. అంతేకాకుండా, రెండు హెలికాప్టర్లను కూడా ఆపరేట్ చేయగల సామర్థ్యం వీటి సొంతం.

# యూరియా కోసం రైతులు బారులు



(లోకల్ గైడ్ మహబూబాబాద్) కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ లో పిఎసిఎస్ వద్ద పెద్దఎత్తున రైతులు రాత్రి నుండి క్యూ లో నిల్చొని యూరియా కోసం ఉన్నారు,మండల పరిధిలో చుట్టు పక్కల ఉన్న తండాలో రైతులు యూరియా కోసం పడిగాపులు గత వారం రోజుల దగ్గర నుండి వస్తూ పోతూ ఉన్న తమకు కావలసిన యూరియా బస్తాలు మాత్రం రావట్లేదు ఇలానే కొనసాగితే వేసిన తమ పొలాలతో పాటు మక్కలు , పత్తి పంటలు పండే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఈరోజు యూరియా బస్తాలు వస్తాయని సమాచారం తో పెద్ద సంఖ్యలో రైతులు ,మహిళలు లైన్ లో రాత్రి నుండి అక్కడే వేచి చూస్తునారు , నాట్లు వేసినపట్టినుండి తమ పొలాలకి యూరియా వేయలేదని మళ్ళీ ఇపుడు యూరియా వేయకుంటే పొలాలు పండే పరిస్థితి లేదని వ్యవసాయ అధికారులు యూరియా బస్తాలు సరిపడ అందించాలని కోరారు , ఇలా ఒకవైపు రైతులు ,మహిళలు బస్తాల టోకెన్ ల కోసం లైన్లో ఉండగా వ్యవసాయ అధికారులు మరియు పోలీసులు రైతులకు టోకెన్ ల కోసం ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సమన్వయం చేస్తూ ఎపటికపుడు రాత్రి దగ్గరనుండి పలు సూచనలు చేస్తున్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం డిమాండ్.




లక్సెట్టిపేట్**లోకల్ గైడ్** :నిన్నటిరోజు కూకట్పల్లి కోర్ట్ బార్ అసోసియేషన్ మెంబెర్ అయిన న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు దాడికి గురైన నాయవాదికి సంఘీభావం తెలియజేస్తూ లక్షెట్టిపేట న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఐక్యతను కనపరచి రోడ్డుపైకి వచ్చి నినదించారు ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్యన్న,జెనెరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్,ఉపాధ్యక్షుడు నలినికాంత్,న్యాయవాది శ్రీమతి పద్మ సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమరెడ్డి, కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్,గాండ్ల.సత్యనారాయణ,నగురు రవీందర్ ,చుంచు తిరుపతిస్వామి,సదాశివ,రెడ్డిమల్ల ప్రకాశం మరియు శ్రీమతి సజని తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యన ఖాళీ ప్లాట్లలో చెట్లు తొలగించాలి.

## 25వ వార్డులో సిపిఎం సర్వే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్గొండ పట్టణంలో ఇండ్ల మధ్యన ఖాళీ ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరగడంతో దోమలు పెరిగి ప్రజల అనారోగ్యాల గురవుతున్నారని వెంటనే ఖాళీ ప్లాట్లలో ఉన్న చెట్లు తొలగించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య విజ్ఞప్తి చేశారు.మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల అధ్యయనం లో భాగంగా 25వ వార్డు అబ్బాసియా గుట్ట ప్రాంతంలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ మొత్తం పట్టణంలో ఇండ్ల మధ్యన ఖాళీ ప్లాట్ లలో పిచ్చి మొక్కలు పెరగడం, చెత్త వేయడంతో డంపింగ్ యార్డ్ లా మారి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని దాని ద్వారా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల మధ్యలో ఉన్న ఖాళీ ప్లాట్లలో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జబ్బర్ దగ్గర నుండి చర్చి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. చెత్త టాక్టర్ రావడం లేదని డ్రైనేజీ సకాలంలో తీయకపోవడంతో పందులు, కుక్కలు సైర్యా విహారం చేస్తున్నాయని అన్నారు. అధికారులు సందర్శించి సమస్యల పరిష్కారానికి చొరవ చేయాలని లేనియెడల పట్టణ వ్యాప్తంగా చేసిన సర్వేలో వచ్చిన సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గుండాల నరేష్, స్థానికులు కిరణ్ సంతోష్ యాదమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అంధత్వ నివారణ సంస్థ ,లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన సదస్సు...




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ).కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్ నెస్ అండ్ విజువల్లి ఇంపైరెడ్ వారి ఆదేశానుసారం జరుగుతున్న నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్ చేతుల మీదుగా నేత్రదాన ప్రచార కెనోపి , పోస్టర్ ఆవిష్కరణ జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ నగేష్ మాట్లాడుతూ "భారతదేశంలో 13 లక్షల మంది కార్నియా అను కంటి పొర లేకుండా అంధత్వం తో బాధపడుతున్నారని వీరికి కంటి చూపు రావాలంటే మరణానంతర నేత్రదానం మాత్రమే అవకాశం ఉంటుందని" తెలిపారు. ఆసుపత్రిలో ఎవరైనా స్వర్గస్తులైతే మరి కుటుంబ సభ్యులను నేత్రదానం కోసం ప్రోత్సహిస్తామని తెలిపారు.మరణానంతరం 6 నుండి 8 గంటల లోగా, ఎక్స పార్థివదేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంచితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించవలెననిజాతీయ అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ సుపర్ణ మహేందర్ గ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర విభాగపు అధిపతి డాక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ మరణానంతరం



నేత్రదానం చేయడం ద్వారా మోక్షసిద్ధి కలుగుతుందని ప్రస్తుతం సమాజంలో నేత్రదానం యొక్క అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఐ డొనేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని అయినా కూడా లయన్స్ క్లబ్ సభ్యులు సహకారంతో నేత్ర నిధి ని నల్గొండలో ఏర్పాటు చేశామని దేనికి సహకరిస్తున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులకు ఎంతో ధన్యవాదాలు అని చైర్మన్ కెవి ప్రసాద్ తెలిపారు. నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్ కోటా సరిత ను 9640807775 లేదా చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ల వద్ద సంప్రదించవచ్చునని తెలపడం అయినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, డాక్టర్ గని, డాక్టర్ సుపర్ణ మహేందర్, లయన్ కె వి ప్రసాద్, చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ జానీ, ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ నర్సింగ్ సూపరింటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ విమర్శ

## పేదలతో కలసి పాల్వంచలో డబుల్ బెడ్రూమ్స్ సందర్శన



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గాడ్ జిల్లా ప్రతినిధి):పాల్వంచ పట్టణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా పట్టణ నాయకత్వం మంగళవారం పర్యటించారు.సిపిఎం బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశీలి పరిశీలించరు .ఈ సందర్భంగా ప్రజలతో సిపిఎం నాయకులు ప్రజలతో మాట్లాడారు. అనంతరం ప్రదర్శనగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు వెళ్లి స్థితిగతులను



అధ్యయనం చేశారు .ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటం వల్ల గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్లు కట్టి ఇస్తానన్న ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లను మధ్యలోనే కట్టకుండా ఆపేసిన ప్రభుత్వం, నేటికి సుమారు ఐదు యేళ్ళు గడుస్తున్న ఒక్కటి కూడా పేదలకు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వం మాత్రం జిల్లాకు మూడువేల ఇల్లులు మాత్రమే కేటాయించింది ఒక్క పాల్వంచ పరిధిలో ఉన్న ఇల్లు లేని వాళ్లు 3,000 మంది పైచిలుకు ఉన్నారన్నారు. ఒకరు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అందుకే పేదలు బుద్ధి చెప్పారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ డబల్ బెడ్రూంలో పునర్నిర్మాణం చేపట్టడానికి అవకాశాలు ఉన్నఅప్పటికీ ,పేదల కోసం కట్టించాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను శిథిలావస్థకు చేరడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన విమర్శించారు . అర్హులైన అందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు లేని పేదలను పరిశీలించి అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని సుదర్శన్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల కోసం సిపిఎం పార్టీ సర్వే చేసిన సమయంలో పాల్వంచలో డబల్ బెడ్రూంలో ఇంకా పూర్తి కాలేదున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు పాల్వంచ పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలపై అధ్యయనం చేయడానికి సిపిఎం ప్రతినిధి బృందం అన్ని ప్రాంతాల్లో తిరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్య ధోరణితో ఉంటే గత ప్రభుత్వానికి కట్టిన గతి ఈ ప్రభుత్వాలు కూడా పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో విషయంలో నిర్లక్ష్యం వహించకుండా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలను వెంటాడి మరి ఆర్థికంగా ఇబ్బందులను గురి చేస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి మైక్రో ఫైనాన్స్ వల్ల మహిళల ఇబ్బందులు గురవుతున్నారని వారానికి నెలకు కిస్తీలు కట్టే విధంగా మైక్రోఫైనాన్స్ టీలు వసూలు చేస్తూ పేద మహిళల పట్ల హార్దిక దోపిడీకి దిగుతున్నారని కుటుంబాల మధ్య ఘర్షణ సృష్టించి రోడ్డున పాలు చేస్తున్నారని సిపిఎం ప్రతినిధి బృందానికి మహిళలు సమస్యలు విన్నవించుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఎవరైనా ఆర్థిక ఇబ్బందులకు వెంటాడి వేధిస్తున్నట్లు చేస్తే సిపిఎం నాయకత్వం దృష్టికి తీసుకురావాలని వెంటనే ఆ సంస్థల పట్ల కఠిన చర్యలు తీసుకునేలా ప్రయత్నం చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, మందలపు జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, పట్టణ కార్యదర్శి పొదిల తులసీరామ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కే సత్య,పట్టణ కమిటీ సభ్యులు కాంతి, మాధవి,పార్టీ సభ్యులు సునీత, పద్మ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

## చట్టప్రకారం 3 సంవత్సరాల జైలు రూ 10 వేలు జరిమాన

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి



ఖమ్మం : లోకల్ గైడ్ :గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బీ కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ 10 వేలు జరిమాన, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా లేదా అని డీ ఎం హెచ్ వో పరిశీలించాలన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే రాంగోపాల్ రెడ్డి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, పీవో ఎంసీహెచ్ డాక్టర్ చందు నాయక్, పీవో ఎన్ సీ వీ డాక్టర్ పీ వెంకట రమణ, ఏడీ కె శ్రీనివాసరావు, డీఎంసీ ఎస్డీ సమ్రీన్, జాగృతి ఎన్జివో ఎం కుముదిని, అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# వృత్తి పట్ల ఎంతో నిబద్ధత గల పోలీస్ అధికారి సీఐ వెంకటప్పయ్య

## పదోన్నతి సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటప్పయ్య

## సీఐకి బుకే శాలువాతో చిరు సత్కారం చేసిన బీ ఎస్ పీ పార్టీ నాయకులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో నూతనంగా పదోన్నతి పొంది దుమ్ముగూడెం మండలలో సీఐ గా బాధ్యతలు చేపట్టిన సీఐ వెంకటప్పయ్యని బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముందుగా పదోన్నతి పొందిన సీఐ వెంకటప్పయ్యకి శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో చిరు సత్కారం చేసారు. వెంకటప్పయ్య పదోన్నతి పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం తడికల శివకుమార్ మాట్లాడుతూ బహుజన బిడ్డ అయిన వెంకటప్పయ్యకి సీఐగా పదోన్నతి కల్పించిన ఉన్నత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగిన పోలీస్ అధికారి సీఐ వెంకటప్పయ్య అన్నారు. సీఐ వెంకటప్పయ్య పదోన్నతి పై దుమ్ముగూడెంలో బాధ్యతలు చేపట్టడం ఎంతో శుభ పరిణామమని తెలిపారు. శాంతి భద్రతలను నెలకొల్పే విషయంలో బీ ఎస్ పీ నాయకత్వం పోలీస్ యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరిస్తుందని, భారత రాజ్యాంగ రక్షణ బీ ఎస్ పీ నాయకత్వానికి బాధ్యతగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్, దుమ్ముగూడెం మండల పార్టీ ఇన్చార్జి తుర్రం రాజు, దుమ్ముగూడెం పార్టీ మండల అధ్యక్షులు కొండా ప్రమోద్, మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకట్, బహుజన్ వాలంటీర్ ఫోర్స్ భద్రాచలం డివిజన్ కన్వీనర్ ములకల సందీప్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు





ఖమ్మం జిల్లా మధిర : లోకల్ గైడ్ :మధిర స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బీ అంజన్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా మానవతా సేవలకు చేసిన త్యాగం యువతకు మార్గదర్శకం అని పేర్కొన్నారు. రేపు జరగనున్న గణేశ్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని, వినాయక మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీ హెచ్ చందు ఇంచార్జ్ డీ శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించండి

## శనివారం వరకు దరఖాస్తులు స్వీకరించండి. అన్ని ఎంపీడీవో, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఎన్ ఎఫ్ బి ఎస్ పై ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయండి. గ్రామ సమాఖ్యలతో సమావేశం నిర్వహించండి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద నల్గొండ జిల్లాలో 3500 మందికి లబ్ధి చేకూర్చవచ్చని, ఇందుకుగాను అర్హులైన లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మంగళవారం ఆమె జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు .ఈ పథకం గురించి అందరూ తెలుసుకునే విధంగా తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు .అలాగే గ్రామ సంఘాలతో సమావేశం నిర్వహించి పథకం వివరాలను వెల్లడించి చనిపోయిన కుటుంబ పెద్ద కుటుంబం నుండి పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు .ఆర్డీవోలు ,తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారి స్థాయిలో మంగళవారమే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ప్రెస్ నోట్ జారీ చేయాలని ఆదేశించారు.ఈ పథకం కింద ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 2070 దరఖాస్తులు రావడం జరిగిందని, జిల్లాలో ఏప్రిల్,1,2017 నుండి చనిపోయిన వారు చాలామంది ఉంటారని, మరోసారి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించి జాగ్రత్తగా నివేదికలు పంపించాలన్నారు. గ్రామ సమాఖ్య సంఘాలతో సమావేశం నిర్వహించాలన్నారు. జిల్లాకు నిర్దేశించిన 3500 లక్ష్యం చేరుకునే విధంగా అధికారులు దరఖాస్తులను స్వీకరించాలని, వచ్చిన దరఖాస్తులన్నింటిని తహసిల్దార్లు పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోల కు సమర్పించాలని, ఆర్డీవోలు ఆన్లైన్లో డిఆర్ఓ కు సమర్పించాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు ,ఎంపీడీవోలు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## గిరిజన యువకులకు టీ జీ ఎస్ ఆర్ టీ సీ, జెడ్ ఎస్ టీ సీ హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ ఉచిత వసతితో శిక్షణ

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం : లోకల్ గైడ్ :సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువకులకు టీ జీ ఎస్ ఆర్ టీ సీ, జెడ్ ఎస్ టీ సీ వరంగల్ లో హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ ఉచిత వసతితో పాటు శిక్షణ అందిస్తున్నారని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి కావలిసిన అర్హతలు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు బాడ్జీ నెంబర్ కలిగి ఉండవలెనని ఆయన అన్నారు. కావున ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత తమ యొక్క జిరాక్స్ సర్టిఫికేట్స్, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ బాడ్జీ నెంబర్ సర్టిఫికేట్స్ తో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం భవిత విభాగం నందు 9 1 అక్టోబర్ 2025 వరకు దరఖాస్తు చేసుకోగలరని ఆయన అన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్లను 6302608905, 9063889994 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన -పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి సందర్భంగా పఠాన్ చేరు పట్టణంలోని సాకి చెరువులో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సదుపాయం, గజ ఈతగాళ్లు, క్రేన్లు వంటి ఏర్పాట్లు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేస్తే జల కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని, అందుకే గత కొన్ని సంవత్సరాలుగా సాకి



చెరువు కట్టపై తాత్కాలిక గుంతలు త్రవ్వి నిమజ్జనం చేయించే విధానం కొనసాగుతోందని ఆయన వివరించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు, భక్తులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏఈ శివ కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బి.పి.మండల్ జయంతి వేడుకలతో పాటు

-బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ధర్నా

-ఎంపీ సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో బి.పి.మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ..స్వాతంత్రం వచ్చిన 70 ఏళ్లలో బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతోంది. బి.పి.మండల్ 40 సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసి జీవో జారీ చేయాలని కోరారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. అధికారమే అంతిమ లక్ష్యం. అడిగితే ఎవ్వరూ న్యాయం చేయరు, పోరాడితేనే సాధ్యం. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ఐక్యంగా పోరాటం చేసి బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలి అని పిలుపునిచ్చారు. ప్రస్తుతం విద్య, వైద్యం పేదలకు అందని స్థితిలో ఉన్నాయని, కార్పొరేట్ వర్గాలకే మాత్రమే అవి లభిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పాలనలో భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ కృష్ణమోహన్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు అందెల సత్యనారాయణ యాదవ్, యువ నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ పనులు పరిశీలించిన -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని రామచంద్రపురం డివిజన్ పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. రహదారి విస్తరణలో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పనులు నాణ్యతతో పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్ సంస్థలను, సంబంధిత శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై నెలకొన్న మహనీయుల విగ్రహాల తరలింపు అంశంపై ముందే అధికారులతో సమగ్రమైన చర్చ జరిపినట్లు తెలిపారు. మహనీయుల ప్రతిష్టకు భంగం కలగకుండా, సరైన ప్రదేశాలను గుర్తించి విగ్రహాలను గౌరవప్రదంగా తరలించే చర్యలు చేపట్టాం అని అన్నారు. విగ్రహాల తరలింపు విషయమై శాసనమండలి మాజీ ప్రోటెమ్ స్పీకర్ భూపాల్ రెడ్డితో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఈ క్రమంలో రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై



స్కూల్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని తరలించి నట్లు వివరించారు. త్వరలో మిగిలిన విగ్రహాలను కూడా తగిన ప్రదేశాలకు తరలించే ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు వేగవంతం చేయాలని సూచించిన ఎమ్మెల్యే రాబోయే నెలలో రహదారి విస్తరణ పూర్తి అయితే రామచంద్రపురం సహా పరిసర ప్రాంతాల్లో రవాణా సమస్యలు గణనీయంగా తగ్గిపోతాయని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు, రహదారి శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గీతం విద్యార్థుల వినూత్న కార్యక్రమాలు

-పర్యావరణ రక్షణ, నైపుణ్య వికాసమే లక్ష్యం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ విద్యార్థులు ఇటీవలి రోజులలో చేపట్టిన రెండు వినూత్న కార్యక్రమాలు సమాజానికి సందేశాత్మకంగా నిలిచాయి. ఒకవైపు పర్యావరణహిత గణేశ విగ్రహాల తయారీ ద్వారా పచ్చటి సందేశాన్ని వ్యాప్తి చేస్తే, మరోవైపు విద్యా-పరిశ్రమ భాగస్వామ్యం ప్రాముఖ్యతను చాటి, భవిష్యత్తు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పర్యావరణహిత ఎకో-గణేశ మహానగరంలోని గీతం ఉమెన్ లీడర్స్ ఫోరం (డబ్ల్యూఎల్ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు సహజ పదార్థాలతో ఎకో-గణేశ విగ్రహాలను తయారు చేశారు. కృత్రిమ రంగులు, రసాయనాలు లేకుండా బంకమట్టి, విత్తనాలతో తయారుచేసిన ఈ విగ్రహాలను పూజ అనంతరం నివాస ప్రాంగణాలు లేదా తోటలలోనే నిమజ్జనం చేయగలిగేలా రూపొందించారు. దీనివల్ల నీటి కాలుష్యం నివారమవడంతో పాటు విత్తనాల మొలకల ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుంది. ఇక రుద్రారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా గీతం విద్యార్థి విభాగాలు సంస్కృతి, అన్వేషణ ఆధ్వర్యంలో ఇదే



కార్యక్రమాన్ని చేపట్టాయి. రెండు చోట్లా వందలాది మంది విద్యార్థులు పాల్గొని హరిత సందేశాన్ని విస్తృతం చేశారు. విద్యార్థుల ఉత్సాహాన్ని గీతం అధికారులు అభినందించారు.

### ఫార్మసీ లో విద్యా-పరిశ్రమ వారధి

:ఇక గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో, ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్ సిఆర్) సహకారంతో "ఫార్మకోవిజిలెన్స్ లో ఇటీవలి పరిణామాలు, కెరీర్ అవకాశాలు" అంశంపై విద్యా-పరిశ్రమ ముఖాముఖి నిర్వహించారు. జాతీయ ఫార్మకాలజీ దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో పరిశ్రమ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు ఒక వేదికపైకి వచ్చారు. ఫార్మకోవిజిలెన్స్ (భారతదేశం) సీనియర్ డైరెక్టర్ డా.కిరణ్ కందుల సాంకేతిక ఆవిష్కరణలు, నియంత్రణలపై మాట్లాడగా, ఓవియా మెడ్‌సేఫ్ ఎండీ డా. జె.విజయ్ వెంకట్రామన్ ఈ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు. ఐఎస్ సిఆర్ పీవీ కౌన్సిల్ అధ్యక్షురాలు డా.బబితా కిరోడియన్ సంస్థ చొరవలను, క్లినికల్ రీసెర్చ్ వృత్తిపరమైన మార్గాలను వివరించారు. క్లినిసోల్ సీఈఓ ముజీబుద్దీన్ పరిశోధనలో ఉన్న కష్టనష్టాలు, కెరీర్ దిశపై స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ స్వాగతం పలకగా, డా.ప్రియా సింఘా, డా.పూజా మిట్టల్ సమన్వయం చేశారు. అధ్యాపకులు, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రెండు రంగాల్లో ఒకే సందేశంఈ రెండు వినూత్న కార్యక్రమాలను గీతం ఉన్నతాధికారులు ప్రశంసిస్తూ విద్యార్థులు సమాజానికి అవసరమైన పర్యావరణ చైతన్యం, నైపుణ్య అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో పెంపొందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తు పౌరులు, నిపుణులు సమాజానికి సేవచేసే దిశగా ముందుకు సాగుతున్నారని అభినందించారు.

## నల్లగొండ జిల్లా ఫోక్సో కోర్టు సంచలన తీర్పు.

**అత్యాచారం కేసులో నిందితుడికి 51సంవత్సరాల కరాగార శిక్ష. 80 వేల జరిమానా.**

**బాధితురాలికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా 7 లక్షల పరిహారం.**

**ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జడ్జి రోజా రమణి.**



నల్లగొండ జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ :నల్లగొండ జిల్లా ఫోక్సో కోర్టు మంగళవారం సంచలన తీర్పు విలువరించింది. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో మహమ్మద్ ఖయ్యూం కు 51 సంవత్సరాల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి రోజా రమణి తీర్పు ఇచ్చారు.. క్రైమ్ నెంబర్ 242 /2021. ఎస్ సి. పోస్కో నెంబర్ 94/2022 తిప్పర్తి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసు కింద నిందితుడు మహమ్మద్ ఖయూం ను ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు. 1)సెక్షన్ 376 చట్టం కింద 20 సంవత్సరాలు కఠిన కరాగార శిక్ష, 25 వేల జరిమానా, 2)ఎస్సీ ఎస్టీ పిఓఏ చట్టం ప్రకారం 20 సంవత్సరాల కఠిన కరాగర శిక్ష. 25 వేల జరిమానా, 3) ఐపీసీ 366 కిడ్నాపింగ్ సెక్షన్ కింద 10 సంవత్సరాల కరాగార శిక్ష, 25 వేల జరిమానా,.4) ఐపిసి 5 0 6 సెక్షన్ కింద1 సంవత్సరం కరాగర శిక్ష ఐదువేల జరిమానా, మొత్తం కలిపి 51 సంవత్సరాల కఠిన కరాగార శిక్ష, 80 వేల జరిమానా విధించారు. బాధితురాలికి 7 లక్షల రూపాయలు పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువడించిదనిజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. ఈ కేసులో సరియైన సాక్షాధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితుడికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, డి.ఎస్.పి వెంకటరెడ్డి, ఏ.ఎస్.ఐ. మట్టయ్య, ప్రాస్యూషన్ కు సహకరించిన నల్లగొండ డిఎస్పి కె శివరాంరెడ్డి, సి.ఐ. కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్సై వి .శంకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సీడీవో కిరణ్ కుమార్, లైసెన్ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ శరత చంద్ర పవర్ అభినందించారు.నిందితుడు మహమ్మద్ ఖయూం

## కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు చేరవేయాలి

పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్



లోకల్ గైడ్ కేశంపేటట: మంగళవారం కేశంపేట్ మండలానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి తో పాటు 50 మంది యువకులు పవన్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.మహబూబ్నగర్ ఎంపీ కార్యాలయంలో ఎంపీ అరుణ , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ అరుణ మాట్లాడుతూ...కేంద్రప్రభుత్వ పథకాలను గడపగడపకు చేరవేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి వార్డు మెంబర్ల నుండి జడ్పిటిసి వరకు బిజెపి జెండా ఎగరవేయాలని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా వివరించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలోపవన్ కుమార్ రెడ్డి, కృష్ణ, శ్రీశైలం, శివ, రాజు, మహేష్, మల్లేష్, రామకృష్ణ, రాము, శంకర్, వంశీ, ప్రవీణ్, ప్రసాద్, రాజశేఖర్, సిద్దు, అఖిల్, మల్లయ్య, రమేష్, పవన్, జంగయ్య, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రభారీ చెంది మహేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పసుల నర్సింహా యాదవ్, కేశంపేట మండల కన్వీనర్ కంచుకోట మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, పల్లె అంజయ్య, శివాజీ, తిరుపతి, సతీష్ ,దశరథ, మల్లేష్, భక్తవత్సల్, గణేష్, విమల్, మధు, కుమార్ గుప్త, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ మున్సిపాలిటీలో చేపట్టిన తాగునీటి పనులు డిసెంబర్ లోపు పూర్తి చేయాలి

**ఎస్.డి.ఎఫ్ ద్వారా చేపట్టిన 109 కోట్ల రూపాయల పనులను 3 నెలల్లో పూర్తి చేయాలి.**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశం.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన తాగునీటి పనులను ఈ డిసెంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.మంగళవారం ఆయన నల్గొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీరు, రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్యం తదితర అంశాలపై మున్సిపల్, ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో అమృత్ పథకం కింద సుమారు 56 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు



డిసెంబర్ లోగా పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించాలని ఆదేశించారు. అలాగే తాగునీటి ట్యాంకులకు సోర్స్ నుండి నీరు అందించేందుకుగాను అవసరమయ్యే అదనపు నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నల్గొండ మున్సిపాలిటీలో 109 కోట్ల రూపాయల ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, మురికి కాలువల పనులను 3 నెలల్లో పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులతో చెప్పారు. ఒకవేళ నిధులు సరిపోనట్లయితే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే రాత్రి ,పగలు పనులు నిర్వహించి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇకపై ఈ పనులపై ప్రతి మంగళవారం తాను సమీక్షిస్తానని మంత్రి తెలిపారు.చందనపల్లి బయోమైనింగ్ డంపింగ్ యార్డ్ ను త్వరితగతిన శుభ్రం చేయించాలని ఆదేశించారు. నల్గొండ మున్సిపలిటీ లోని అన్ని గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంట్లో యజమానితో పాటు, కిరాయిదారుకు వేరువేరుగా తడి చెత్త, పొడి చెత్త బుట్టలను సరఫరా చేయాలని, ఇందుకుగాను ఎక్కువ చెత్తబుట్టలను కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. వార్డుల వారిగా వార్డు అధికారులు ఇంటి నెంబర్ రాసి చెత్తబుట్టలను సరఫరా చేయాలని చెప్పారు. అంతకుముందు మంత్రి మున్సిపాలిటీలో ఆయా విభాగాలను తనిఖీ చేశారు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ సూపరింటిండెంట్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డిఇ లు కార్తీక్, అశోక్ ,శ్రీధర్ రెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, అసిం బాబా, ఏసీపీ కృష్ణవేణి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రగతి నగర్ రోడ్ నిమజ్జనం కొలన్ ను

-వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన

-కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, ట్రాఫిక్, లా ఆర్డర్ సిఐలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ రోడ్, ఆంబీర్ చెరువు వద్ద ఉన్న నిమజ్జనం కొలనులో వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కేపిహెచ్ బి సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మాధవ్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, శానిటేషన్ విభాగాల అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ..వినాయక నిమజ్జనం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను పరిశీలించాం అని, ప్రజలు అధికారులు సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించాలి, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్ పెక్టర్ మహదేవ్, ఎలక్ట్రికల్ డీఈ స్వప్న, ఇన్‌చార్జి సుధాకర్, శానిటేషన్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



## మట్టి వినాయకులను పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి.

రాష్ట్ర రోడ్లు ,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ ). వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సుమారు 4100 మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ వాతావరణ కాలుష్యం కాకుండా మట్టి వినాయకులను పూజించాలని తెలిపారు. దీనివల్ల వాతావరణ సమతుల్యంతో పాటు,వినాయకులను నిమజ్జనం చేసే చెరువులు కలుషితం కాకుండా ఉంటాయని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడడం వల్ల అన్ని రకాలుగా హానికరమని అన్నారు.మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు

## సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి
## ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ఆగష్టు 26:లోకల్ గైడ్ : ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రైవేటు అంబులెన్సను వారి ఆసుపత్రుల్లోనే నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు.సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పిటల్లోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్-2లో జలకన్య హోటల్ వద్ద సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకచవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయకు ల విగ్రహాల ఉచిత పంపిణీ. ఈ ఉచిత వినాయకల పంపిణీ లో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, జగన్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మట్టి వినాయకుల పంపిణీ ద్వారా సమాజంలో అవగాహన పెంపొందుతుందని తెలిపారు.గణపతి అంటే ఆకృతి కాదు, ప్రకృతి, అదే మన సనాతన సంస్కృతి అని భావించాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయకులను స్వగృహ ప్రాంగణంలోనే నిమజ్జనం చేయాలని, తద్వారా చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణా నికి హానికరమని, భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయకులనే పూజించాలని ప్రజలను కోరారు. "మొక్కే శ్రీరామరక్ష" అని చెబుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సి న బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, మహేష్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రాంచందర్, ఖలీమ్, మహేష్, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మరియు యెన్నం గోపాల్ రెడ్డి ఆర్థిక సాయం

సంగెం గ్రామానికి చెందిన బూర్గుల పోచమ్మ అనారోగ్యంతో ఇద్దరు మృతి



కేశంపేటలోకల్ గైడ్ :కేశంపేట మండల కేంద్రం లో సంగెం గ్రామానికి చెందిన బూర్గుల పోచమ్మ మరియు పుట్టొనిగూడెం కృష్ణయ్య అనారోగ్యంతో ఇద్దరు మృతి చెందారు.ఈ విషయాన్ని స్థానిక నాయకులు కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మరియు యెన్నం గోపాల్ రెడ్డికి తెలుపగా వెంటనే స్పందించి తల నగదు బూర్గుల పోచమ్మ కుటుంబంనికి మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000/- రూ" యెన్నం గోపాల్ రెడ్డి 5000/- బుర్ర వెంకటేష్ గౌడ్ 2000/- బుర్ర యాదగిరి గౌడ్ 2000/- పంపించారు.పుట్టొనిగూడెం కృష్ణయ్య కుటుంబానికి మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000/- రూ యెన్నం గోపాల్ రెడ్డి 10000/- రూ పంపించారు మృతురాలు మృతిడి కుటుంబనికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలపారు.ఈ కార్యక్రమంలో బుర్ర వెంకటేష్ గౌడ్ , బుర్ర యాదగిరి గౌడ్,కుమ్మరి నవీన్,బుర్ర పుండరికం,పుట్టొనిగూడెం అర్జునయ్య, సద్దాం, యాదయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత

- గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.





గద్వాల, లోకల్ గైడ్ :విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యతని గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణంలో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో కలిసి మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ సమతుల్యాన్ని కాపాడి భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా పచ్చదనాన్ని పెంపొంది స్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. జిల్లాలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందున భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొని పచ్చదనాన్ని పెంపొందించ డానికి కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలోనూ మొక్కల పెంపకంపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఇది ఒక కార్యక్రమం కాదని, మన సమాజ బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గద్వాల జిల్లా అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటంతో, అందరూ జిల్లాలో పచ్చదనం పెంపొందించి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజల ఉద్యమంగా మారాలని, అందరూ సమిష్టిగా ముందుకు రావాలని కోరారు. ప్రతి ఒక్కరు కనీసం పది మందికి చెట్లు నాటమని చెప్పాలని, ఆ పది మంది మరికొందరికి చెప్పాలని, ఈ విధంగా అవగాహన విస్తరించి భావితరాలకు శుభ్రమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని అన్నారు. జిల్లాకు కేటాయించిన 15 లక్షల మొక్కల లక్ష్యంలో ఇప్పటి వరకు 88 శాతం పూర్తి అయిందని తెలిపారు. జూలై-సెప్టెంబర్ నెలల్లో సమృద్ధిగా వర్షాలు ఉండే ఈ సమయంలో అన్ని శాఖలు తమ లక్ష్యాలను పూర్తిగా సాధించి, నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అటవీ అధికారి కె.ఏ.వి.ఎస్.ప్రసాద్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్. మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించిందని తెలిపారు. గద్వాల జిల్లాలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖకు 6.8 లక్షలు,హార్టికల్చర్ శాఖకు 2 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖకు 3.6 లక్షలు, మున్సిపాలిటీలకు 6 లక్షల మొక్కల లక్ష్యాలు కేటాయించబడ్డాయని వివరించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయమైన లక్ష్య సాధన జరిగిందని తెలిపారు. ఈ రోజు మెడికల్ కళాశాల ఆవరణలో 100 చెట్లు నాటుతున్నట్లు తెలిపారు. గద్వాల్ అటవీ ప్రాంతం తక్కువ విస్తీర్ణంలో ఉన్నందున, నాటిన ప్రతి మొక్కను ప్రాణంలా భావించి కాపాడుకోవాలని సూచించారు. ప్రజలు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మహబూబ్ ఖాన్, హాస్పిటల్ సూపరిండెంట్ ఇందిరా, కళాశాల సూపరిండెంట్ నాగేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ.



గద్వాల, లోకల్ గైడ్ :పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తయారు చేసిన 2000 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం ఎంతో ముఖ్యమని అన్నారు. సాధారణంగా,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నదులు లేదా చెరువుల్లో వేయడం ద్వారా వాటిలోని రసాయన పదార్థాలు నీటిని కలుషితం చేస్తాయని తెలిపారు. మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోతాయని, వాటి వినియోగం పర్యావరణానికి ఎటువంటి హానీ కలిగించదని వివరించారు. పట్టణాలతో పాటు గ్రామాలలో కూడా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, గణేష్ చతుర్థి పర్యావరణహిత పండుగగా జరుపుకోవా లన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఏఓ భూపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిశిత, బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సాదా బై నామా భూములకు చట్టబద్ధత కల్పించాలి.

- ఏళ్ల తరబడి భూమిని సాగు చేస్తూ కబ్జాలో ఉన్నాము.
- ప్రభుత్వం వెంటనే సాదా బైనామా భూములకు పట్టాలు ఇవ్వాలి.
- కందనెల్లి గ్రామానికి చెందిన పలువురు సాదా బైనామా దారుల డిమాండ్.
- తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేత.




లోకల్ గైడ్/ తాండూర్: సాదా బైనామా భూములకు చట్టబద్ధత కల్పించి, తక్షణమే పట్టాలు ఇవ్వాలని కందనెల్లి గ్రామానికి చెందిన పలువురు భూ యాజమానులు డిమాండ్ చేశారు.మంగళవారం ,ఇందుకు సంబంధించి... తమకు న్యాయం చేయాలని కోరుతూ, పెద్దేముల్ తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ కు మెమోరండం సమర్పించి, బ్యానర్ విడుదల చేశారు.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామానికి చెందిన సాదా బైనామా భూ యాజమానులు లియాకత్ అలీ, శ్రీనివాసరెడ్డి, అంజిలప్ప బోయిన వెంకటప్ప తదితరులు మాట్లాడుతూ...గత 80 సంవత్సరాల క్రితం మా గ్రామానికి (కంధానెల్లి) చెందిన అంపల్లి సాయప్ప అనే వ్యక్తి దగ్గర మా పెద్దలు సర్వే నెంబరు 1 లో రెండెకరాల 14 గుంటల భూమిని సాదా బైనామా కింద కొనుగోలు చేశారు.అప్పటినుండి నేటి వరకు భూమిలో పెంట కుప్పలు వేస్తూ, అవసర నిమిత్తం పంట సాగు చేస్తూ ప్రస్తుతం కబ్జాలో ఉన్నాము.అయితే నాటి నుంచి ఇప్పటివరకు సాదాబైనామా భూములకు సంబంధించి, భూ యజమానులకు(మాకు) ప్రభుత్వం ఎలాంటి చట్టబద్ధత కానీ, పట్టాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో, మాకు ఎలాంటి ప్రభుత్వ ఆధారం లేకపోవడంతో, మా భూమిలోకి పలువురు చొరబడి ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారు.కావున మేము సుమారు 80 సంవత్సరాలుగా కబ్జాలో ఉంటూ భూమిని సాగు చేసుకుంటూ వస్తున్నాము. ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు స్పందించి సాదా బైనామా భూములకు చట్టబద్ధత కల్పించి, పట్టాలు ఇవ్వాలని కందనెల్లి గ్రామానికి చెందిన భూ యజమానులు తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ ను కోరారు.సాదా బైనామా పట్టలకు సంబంధించి ఎలాంటి అవకాశం లేదు.ప్రస్తుతం సాధా బై నామ భూముల పట్టాలకు సంబంధించి, ప్రభుత్వం నుంచి ఎలాంటి అవకాశం లేదు. ప్రభుత్వం ద్వారా ఏమైనా అవకాశాలు ఉంటే, భూమికి సంబంధించి మీ దగ్గర ఉన్న ఆధారాల ప్రకారం పట్టాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని పెద్దేముల్ తాహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లియాకత్ అలీ, శ్రీనివాస్ రెడ్డి, అంజిలప్ప, బోయిని వెంకటప్ప, నర్సింలు, రాజు, నరేష్, కావలి వెంకటయ్య, పంపల్లి రాములు, అంజిలప్ప, సత్తార్, ఇబ్రహీం, నాబు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ.



గద్వాల, లోకల్ గైడ్ :భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌డీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భూ భారతికి సంబంధించిన ఫైళు ్ళ,రిజిస్టర్లు, ఇతర రికార్డులను సవివరంగా పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను శ్రద్ధగా విని,ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించా లన్నారు. రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి సేవలు ప్రజలకు మరింత సులభంగా, ఉపయోగకరంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, ఏ.ఓ వెంకట్ రావు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు...

డా నాగం వర్షిత్ రెడ్డి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ( లోకల్ గైడ్ ).బిజెపి దేశంలో సాధిస్తున్న పురోగతి,జాతీయవాద సిద్ధాంతం నచ్చి,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి ఆకర్షితులై,పేద , బడుగు, బలహీన వర్గాల కోసం అయన చేస్తున్న సేవను,తెలంగాణ రాష్ట్రంలో మోదీ పై, బిజెపి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను గుర్తించి,మోదీ అడుగుజాడల్లో నడిచేందుకు నిర్ణయించుకొని భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డా౹౹ నాగం వర్షిత్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పున్న రవీందర్ ని,వారి వందలాది కార్యకర్త బృందాన్ని పార్టీలోకి బిజెపి జిల్లా అధ్యక్షులు డా౹౹ నాగం వర్షిత్ రెడ్డి సాదరంగా స్వాగతించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు,ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పడకేసిందని,ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తుందని కానీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా,ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జాతీయ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక లింగస్వామి ,1 వ పట్టణ అధ్యక్షులు గడ్డం మహేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శులు మంగిలిపల్లి కిషన్ , కటకం శ్రీధర్ , బి జె వై ఎమ్ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,జిల్లా యువ మోర్చా నాయకులు ,శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీలో 100శాతం ప్రవేశాలు పూర్తి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా శెట్టి ఆత్మకూరు లో ఏర్పాటు చేయబడిన ఏటీసీ లో 100శాతం ప్రవేశాలు పూర్తి అయ్యాయని జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా టి గేట్ సభ్యుల పని తీరును అభినదించారు. రిజిస్ట్రేషన్ చేసుకుని సీట్లు లభ్యం కాని విద్యార్థులకు ఏదో ఒక ఉపాధి మార్గం చూపించాలని సూచించారు. ఈ సమావేశం లో టి గేట్ చైర్మన్ పి. జె. మహేష్ కుమార్, సభ్యులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్ల ప్రజలకు వినాయక చవితి

-శుభాకాంక్షలు..రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.గణనాథుడు కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు.భక్తి, శ్రద్ధలతో వినాయకుడిని ప్రార్థించి దేవదేవుని అనుగ్రహం పొందాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. వినాయక మండపాల వద్ద ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా విద్యుత్ వైర్లు ఉన్న ప్రదేశాలలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించాలనిఅన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మళ్లీ సీఎం అవుతారని తన ధీమాను రవీందర్ యాదవ్ వ్యక్తం చేశారు

# మిర్యాలగూడ భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యనే. విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.

## విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్ ).దామరచర్ల మండల కేంద్రంలో 2 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల అదనపు భవన సముదాయమును శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు అందులో భాగంగానే గురుకులాలలో కాస్మోటిక్ ఛార్జీలు,మెస్ చార్జీలు పెంచారని అన్నారు.. అలాగే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకొని వస్తున్నారని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి పేద విద్యార్థికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ గురుకులాలకు పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు తెలియజేశామని అన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఒక విద్యార్థి చదువుకొని అభివృద్ధి చెందితే ఒక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యార్థి మంచిగా చదువుకొని మన మిర్యాలగూడకి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల ఎమ్మార్వో, ఎంపిడిఓ, ఎంఇఓ బాలాజీ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో టెండర్లను పిలిచి కనీస వేతనం 26000 ఇవ్వాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు పేషంట్ కేర్ కార్మికులకు కనీస వేతనం రూ. 26000/- ఇవ్వాలని ఏఐటీయూసీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్



వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండలో జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనరల్ బాడీ సమావేశానికి పల్లా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నల్లగొండ జిల్లా హాస్పిటల్ లో ప్రస్తుతం ఉన్న శానిటేషన్ టెండర్ కాలపరిమితి త్వరలో ముగిస్తుండడంతో వెంటనే కొత్త టెండర్లను పిలిచి కనీస వేతనం ప్రతి కార్మికునికి 26,000 వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్ర హాస్పిటల్ లో గత కొన్ని నెలలుగా కార్మికుల ఖాతాలో పీఎఫ్ డబ్బులు జమకావటం లేదని తక్షణమే జమ చేయాలని ఆయన కోరారు. కార్మికుల ఖాతాలో పిఎఫ్ డబ్బులు జమ చేయకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలకొకసారి మార్చాల్సిన కనీస వేతన చట్టాలు 10 సంవత్సరాలు పైగా తెలంగాణ రాష్ట్రంలో మార్చకపోవడం వల్ల కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని అన్నారు. తక్షణమే కనీస వేతన చట్టాలు సవరించి హాస్పిటల్ కార్మికులకు 26 వేల రూపాయల వేతనం వచ్చే విధంగా కొత్త టెండర్లలో పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దేవేందర్ రెడ్డి కోరారు. జిల్లా మెడికల్ కళాశాలలో పెరుగుతున్న పేషెంట్లకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు. బెడ్ల సంఖ్య పెరగడం వలన కార్మికులపై అధిక భారం పడుతుందని ఆరోపించారు. పెండింగ్లో ఉన్న పి. ఎఫ్. బకాయిలను వెంటనే చెల్లించాలని, పండుగ జాతీయ సెలవులు అమలు చేయాలని దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏం యాదగిరి టి పద్మ పి ఎల్లమ్మ ఏ పద్మ, ఆర్ భాగ్యమ్మ యాదమ్మ, డి జయమ్మ సీత ఇంద్రమ్మ, పి జీవిత టీ సునీత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో

## -రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోర వైఫల్యం

## -కార్పొరేటర్ మాధవరం..రోజాదేవి రంగారావు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి విగ్రహాల పంపిణీకి గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చేది అని, ప్రతి డివిజన్‌కు కనీసం వెయ్యి నుండి రెండు వేల వరకు మట్టి వినాయక విగ్రహాలను అందజేసి ప్రజలలో పర్యావరణ అవగాహన పెంపొందించింది. కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మంచి సంప్రదాయాన్ని పూర్తిగా విస్మరించింది. సిఎం మున్సిపల్ శాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, పరిపాలనా వైఫల్యం కారణంగా ఈసారి ప్రతి డివిజన్‌కు కేవలం రెండ వందల విగ్రహాలకే పరిమితం చేశారు. ఇది ప్రజల ఆత్మీయ విశ్వాసాలను అవమాన పరచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు పెద్ద దెబ్బతీసింది. ప్రజలకు లభించాల్సిన సౌకర్యాలను కత్తిరించడం, పర్యావరణహిత కార్యక్రమాలను అణచివేయడం ప్రస్తుత ప్రభుత్వ తీరును బహిర్గతం చేస్తోంది అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మాటలకే పరిమితమై, ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో పూర్తిగా విఫలమయ్యారని, ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజలు తప్పకుండా గమనిస్తున్నారని అన్నారు

# యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార ముందు రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిరసన



నార్కట్పల్లి ఆగస్టు 26( లోకల్ గైడ్):- నార్కెట్పల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులతో యూరియా సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను నిరసిస్తూ రైతుల పక్షాన నిరసన కార్యక్రమం మాజీ శాసనసభ్యులు తిరుమల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం నిర్దేశించి యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కేంద్రం యూరియా సరాపారలు నిర్లక్ష్యం వహించింది రాష్ట్రప్రభుత్వం కూడా నిలువలు లేవని చేతులు ఎత్తడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన చేస్తుందని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ గద్దెనెక్కి కూర్చున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు లైన్లో నిలబడి యూరియా కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు పడి కాపులు కాసిన యూరియా దొరకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు మొత్తం తెస్తామన్నట్లే యూరియా కోసం లైన్లో చెప్పులు పెట్టే దుర్మార్గ పాలన తెచ్చిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు ఒక మంత్రి యూరియా కొరత లేదని చెప్తుంటే మరో మంత్రం నిలువలు లేవని చెప్తున్నారని అంటే ఇది ముమ్మాటికి ప్రభుత్వం వైఫల్యమే అని రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతుంటే సీఎం అసలు స్పందించకపోవడం రైతు సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దారుణమని ఆయన అన్నారు ఇది పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం కేసీఆర్ గారు ప్రభుత్వంలో ఒక్క రైతన్న కూడా యూరియా కొడతలేదు 24 గంటల కరెంటు ఇచ్చి రైతుకు అండగా నిలిచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం దే అని ఆయన అన్నారు కాంగ్రెస్ బిజెపి రెండు ఒకటే దొంగ దొం గే ఈ డబుల్ గా వెంటనే ఆపాలని అధికారులు, మంత్రులు వెంటనే స్పందించి యూరియా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు

# యూరియా కష్టాలు.. రైతుల గోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టదా?

## సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).రైతాంగం పంట పొలాలను కాపాడుకోవడం కోసం యూరియా సకాలంలో అందించండి అని రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు యూరియా కష్టాలు, రైతుల గోడు పట్టవా అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ధ్వజమెత్తారు. రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐఎం కార్యాలయం నుంచి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వరకు సిపిఐఎం పార్టీ శ్రేణులు ప్రదర్శన



నిర్వహించారు. సకాలంలో రైతులకు యూరియా అందించాలని బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా అధికారులు పర్యవేక్షించాలని నినాదాలు చేశారు అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పదేపదే ప్రభుత్వానికి అధికారులకు సకాలంలో యూరియాను అందించండి పంటల్ని రక్షించాలని రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న అధికారుల, ప్రభుత్వా స్పందన లేకపోవడంతోనే సిపిఐఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించాల్సిన యూరియా కొరతను సృష్టించడానికి ఎవరు కారకులో అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ పర్యవేక్షించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడమే ఈ పరిస్థితికి దాపరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తొమ్మిది వేల లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సి ఉండగా నామమాత్రంగానే రాష్ట్రానికి కేటాయింపు చేశారు. నల్లగొండ జిల్లాకు 70 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని జిల్లా వ్యవసాయ అధికారులు గుర్తిస్తే ఇప్పటివరకు కేవలం 49 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు అని తేడా లేకుండా సహకార సంఘాల ఎదుట వ్యవసాయ కార్యాలయం ,షాపుల దగ్గర రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. జిల్లాలో యూరియా కొడతలేదని జిల్లా కలెక్టర్ పదేపదే ప్రకటనలు చేస్తున్నప్పటికీ రైతాంగం రోడ్డెక్కి ఆందోళన చేస్తుంటే సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని చెప్పారు. రాష్ట్రంలోని మంత్రులు, ముఖ్యమంత్రి రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎండగట్టడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రానికి కావలసిన యూరియా వస్తుంది ,వస్తుంది అని ప్రకటనలు చేస్తూనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన కోటాను ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. ఒకసారి వస్తుందని , మరొకసారి కేంద్రం ఇవ్వడం లేదని సద్దిగ్నంలో రైతులను ఉంచకుండా రాష్ట్ర మంత్రివర్గ ముఖ్యమంత్రి కలసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాను తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావలసిన కోటాను తెప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చేస్తుందని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసి కృత్రిమ కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని రైతులకు యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా రాష్ట్రానికి మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోసం నివేదించాం అని ప్రకటిస్తున్నారు. రాష్ట్రానికి యూరియా తెచ్చేటప్పుడు రైతులకు అందించేది ఎప్పుడు అని అని ప్రశ్నించారు. రైతాంగం రోడ్డెక్కి పాసుబుక్కులు ఆధార్ కార్డులు చెప్పులు పెట్టి క్యూ లైన్లు కడుతున్నారు రైతుల కు సరఫరా యూరియా అందించకుండా ఒకరికి ఒక బస్తా మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఐదు నుంచి పదిఏ కరాల పంటలకు ఒక యూరియా బస్తా ఎలా సరిపోతుందని రైతులు జిల్లా వ్యాప్తంగా మండలాల్లో ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి సమాధానం చెప్పాల్సిన అధికారులు బాధ్యతాయుతంగా ఉండడం లేదని యూరియా పక్కదోవ పట్టకుండా పర్యవేక్షించడంలో వైఫల్యం ఉందా? నిజంగా యూరియా సరఫరా అయితే బ్లాక్ మార్కెట్ కు తరలించి వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందన్నారు. రైతులకు సకాలంలో వీడియోను అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు యూరియా కొరతతో నల్లగొండ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు. వర్షాలు ఒకవైపు పడుతుంటే యూరియా లేకపోవడంతో సేద్యం చేసిన పంటలు తగిన దిగుబడి రాదన్నారు. ఒకవైపు రామగుండం యూరియా కంపెనీ ఉత్పత్తిని ఆపేసిందని ప్రచారం జరుగుతుంది ఎందుకు ఆపేసిందో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధాలు కారణమని ఒకరి మీద ఒకరు సాకులు చెబుతున్నారు. రామగుండం ఫ్యాక్టరీ ద్వారా ఉత్పత్తిని చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం ది కదా? ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. రైతులకు సకాలంలో అందించడంలో ఎందుకు రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు స్పందించడం లేదని, రామగుండం యూరియా ఫ్యాక్టరీ ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వంమే నిలిపివేస్తే బిజెపి పార్టీ శ్రేణులు ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది ఎంపీలు అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాను ఇప్పించడంలో ఎందుకు నోరు మెదపడం లేదని, మీకు రైతుల పట్ల బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బిజెపి శ్రేణులు గల్లీలో కాదు ధర్నాలు చేయాల్సింది ఢిల్లీలో అని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు స్పందించి రాష్ట్రానికి రావలసిన యూరియా కోటను రైతులకు అందించాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో యూరియాను సరఫరా చేయకపోతే సిపిఐఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నారీ ఐలయ్య, డి మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు, ఎండి సలీం, పి నర్సిరెడ్డి, దండంపెల్లి సత్తయ్య, బొజ్జ చిన్న వెంకులు, వెంకట రమణారెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పి వరలక్ష్మి, జిట్టా సరోజ, కొండ అనురాధ, వెంకన్న, వినోద్ నాయక్, సైదులు, మల్లయ్య, శ్రీనివాస్, మల్లం మహేష్, గంజి మురళీధర్, పద్మ, రవి, నరసింహ, కుంభం కృష్ణారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జయంతి సందర్భంగా సేవారత్న పురస్కారాల ప్రదానం

## -ముఖ్య అతిథి ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, కన్వీనర్ రామస్వామి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరీసా జయంతి ఉత్సవాలను మంగళవారం మాదాపూర్ డివిజన్ పరిధిలో గల స్వాతి హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. కన్వీనర్ తాడిబోయిన యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా, రాగం మల్లికార్జున యాదవ్ గౌరవ అతిథిగా విచ్చేశారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపారాధన నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం సమాజసేవలో విశేష కృషి చేసిన ఐదుగురికి మదర్ థెరీసా సేవారత్న పురస్కారాలు (దుశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలం) ప్రదానం చేశారు. ఈ పురస్కారాలను స్వీకరించిన వారు, ఎస్. సుజాత, ఎస్.శ్రీకాంత్, రాంమోహన్ (సత్యసాయి సేవా దళ్ సభ్యులు), డాక్టర్ రఘు అరికపూడి (సామాజికవేత్త), పాటూరి వెంకటేశ్వర్లు (వ్యక్తిత్వ వికాస నిపుణులు, సామాజికవేత్త). ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమా లలో ముందుంటోంది. అంకితభావంతో పనిచేసే వారిని గుర్తించి గౌరవించడం సమాజానికి ఎంతో ప్రేరణనిస్తుంది. ఈ అవార్డులు నిజమైన సేవకులకు ఆత్మతృప్తిని కలిగిస్తాయి అని పేర్కొన్నారు. తమకిచ్చిన గౌరవం పట్ల అవార్డు గ్రహీతలు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత మంది సేవా మార్గంలో ముందుకు సాగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్, స్వాతి హైస్కూల్ కరస్పాండెంట్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విఫణి కుమార్, ఎం.బసవలింగం, సత్యసాయి సేవాసమితి సభ్యులు డా.రామన్న, బి.వి.కే.రావు, సుబ్బారావు, మూర్తి, జి.వి.రావు, విష్ణు ప్రసాద్, శివరాం కృష్ణ, పాలం శీను, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్(ఏబీవీపీ ఎస్.ఎఫ్.డి) ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ లైఫ్ స్టైల్ అవగాహన కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్).స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎస్.ఎఫ్.డి ఆధ్వర్యంలో "ఎకో ఫ్రెండ్లీ లైఫ్ స్టైల్" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎస్.ఎఫ్.డి తెలంగాణ ప్రాంత ప్రముఖ్ శ్రీ స్వామి పోతరాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి. సుధారాణి విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తూ, శక్తివంతమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని, అలాగే మార్కెట్లో లభించే ప్యాకేజ్డ్ ఫుడ్ పదార్థాలు ఆరోగ్యానికి హాని చేస్తాయని వాటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. స్వామి పోతరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే ప్రయత్నాల్లో భాగస్వాములు కావాలని, తప్పనిసరి పరిస్థితుల్లో వాడిన ప్లాస్టిక్‌ను సరైన రీతిలో రీసైకిల్ చేయాలని సూచించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ఉద్యమరూపంలో ముందుకు రావాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. "ఎకో బ్రిక్స్" తయారీ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ , రవీందర్ , నుస్రత్ , శ్వేత , దేవమణి , శివ, శివకుమార్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రవికుమార్ యాదవ్ సహకారంతో

## -మియాపూర్ లో ఉచింగా మట్టి వినాయకుల పంపిణీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడమే కాక భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించ గలుగుతాం. పీఓపీ వినాయక విగ్రహాల వాడకం వల్ల నీటి కాలుష్యం పెరుగుతోంది అని, కాబట్టి, మట్టి విగ్రహాలను అందరూ పూజించాలి అని తెలిపారు. మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ అపార్ట్మెంట్ లలో ఈ విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సారా శ్రీను, రాము, కొంచ శివరాజ్ ముదిరాజ్, నరేష్ చారి, వివేక్, నిష్కల్, తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత.

## టి పి సి సి ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి,తొర్రూర్ మండలం నాంచారి మాదూర్ గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడసానుభూతి తెలిపిన ఝాన్సి రెడ్డి .అదేవిధంగా అమర్సింగ్ తండా, హరిపిరాల గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారి మృతికి ప్రఘాడసానుభూతి ని తెలియజేసారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజ్ నియామకం



లోకల్ గైడ్ ఆగస్టు 26 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్: సూర్యాపేట తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజు ని నియమించడం జరిగింది . ఈ నియమకపత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కోలా కరుణాకర్ ముదిరాజ్ గారి చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగింది రాజబోయిన శ్రీకాంత్ మాట్లాడుతూ నాకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీ కి ముదిరాజ్ సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న ఈరోజు నుండి జాతి కోసం అహర్నిష్ఠలు కష్టపడుతూ ముదిరాజ్ జాతి ఎదుగుదలకు తోడ్పడుతానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరమైన రంజిత్ ముదిరాజ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాషాబోయిన శేఖర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అటెమ్ రమేష్ ముదిరాజ్ శ్రీను ఈదుల అనంతరాజ్ ముదిరాజ్ స్వామి ముదిరాజ్ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు'

# మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

– పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో మనమందరం భాగమవుదాం

– పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ ఉచితంగా పంపిణీ చేస్తున్నాము – వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ (లోకల్ గైడ్ ) : పర్యావరణాన్ని రక్షించుకోవాలని లక్ష్యంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ భక్తులు యువతి యువకులు ఉత్సాహవంతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి మట్టి గణపతి పూజించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు మట్టి వినాయక విగ్రహాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా కావాలంటే వారు క్యాంప్ కార్యాలయానికి వచ్చి తీసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

# జనహిత పాదయాత్రలో వర్ధన్నపేట ఉత్సాహం ప్రజల నినాదాలతో మారుమోగిన సభా వేదిక





రాయపర్తి (లోకల్ గైడ్)జనహిత పాదయాత్రలో భాగంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో జాతీయ పతకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ పతకావిష్కరణను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఇల్లంద గ్రామానికి చేరుకోగానే లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి .ఘన స్వాగతం పలికారు. అటుపై, ఇల్లంద గ్రామం నుండి వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగిన జనహిత పాదయాత్రలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు కలిసి పాదయాత్రలో అడుగులు వేశారు. పాదయాత్రలో పాల్గొన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ నినాదాలతో మారుమోగించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రలో చేరి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు..తరువాత జరిగిన సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జనహిత పాదయాత్ర తెలంగాణ ప్రజల గొంతుక. ఈ యాత్ర ద్వారా ప్రతి గ్రామ సమస్యలు, ప్రజల కష్టాలు తెలుసుకుంటూ, వాటికి పరిష్కారం చూపించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అన్నారు. ప్రజలతో కలిసి నడవడం, వారి సమస్యలను వినడం, వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం" అని హామీ ఇచ్చారు..ఎమ్మెల్యే ప్రసంగం జరుగుతున్న సమయంలో వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు నినాదాలతో, కేరింతలతో సభా వేదికను మారుమ్రోగించారు. కొందరు విల్లు ఊదుతూ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చగా, కొందరు జైకారాలు పలుకుతూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదిక వర్ధన్నపేట ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు చూపిన ఈ ఉత్సాహం రాబోయే రోజుల్లో పార్టీ శక్తిని మరింత బలోపేతం చేస్తుందని నేతలు పేర్కొన్నారు.

# కాకతీయ విద్యా సంస్థలో గణనాథుని ఏర్పాటు



నిజామాబాదు ,లోకల్ గైడ్ : ఈ ఏడాది వినాయక చవివి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు నిజామాబాదు కాకతీయ విద్యాసంస్థల్లో గణనాథుని ఏర్పాటు చేశారు . దీంట్లో భాగంగా మంగళవారం తమ విద్యాసంస్థల్లోకి గణనాథుడిని తీసుకొచ్చే శోభాయాత్రలో విద్యార్థుల చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. గణపతి ఊరేగింపు నిర్వహించే వాహనం ఎదుట చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి యాత్రలో ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అనంతరం వినాయకుడి పాటలు పాడుతూ విద్యా సంస్థ లోని గంగా క్యాంపస్ లో లంబోధరుడిని తీసుకువెళ్లారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్లు రజనీకాంత్, తేజస్విని, రామోజీరావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులకు ఆయా అంశాల్లో పోటీలు ఏర్పాటు చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం వినాయక ఉత్సవాల కోలాహలంగా మారింది

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పీ ఎదుట లొంగుబాటు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు 81, 141 సీ ఆర్ పీ ఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్నఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న 8మంది నిషేదిత సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పీ ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం జనవరి–2025 నుండి ఇప్పటివరకు వీరితో కలిపి 314 మంది మావోయిస్టు దళసభ్యులు పునరావాస సౌకర్యాలను పొందడం జరిగినదని, తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషిచేస్తున్నారని, ఆధివాసి ప్రాంతాలలో రోడ్లు, పాఠశాలలు, వైద్యశాలలు, త్రాగునీరు, విద్యుత్తు సౌకర్యాలు లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని, ప్రతి మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీసు శాఖ కృషి చేస్తున్నదన్నారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 5 మంది సభ్యులు మావోయిస్ట్ పార్టీలో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుండి 81 మంది మావోయిస్ట్ పార్టీ లో వివిద రాష్ట్రాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖ, భద్రాద్రి కొత్తగూడెం పోలీసు తరుపున మావోయిస్ట్ పార్టీలో సభ్యులుగా పనిచేస్తున్న వారు మావోయిస్ట్ పార్టీని విడనాడి ఇకపై వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నమ్మకంతోనో లేదా భయంతోనో మావోయిస్టు పార్టీకి ఎంత సహకరించినా మీ ఆదివాసీ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవు. కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధితో కూడిన ప్రజల శాంతియుత జీవనం మా పోలీసుల నినాదమని ఆదివాసీ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. లొంగిపోయిన 8 మంది మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి రూ 25 వేల చొప్పున మొత్తం నగదు రూ 2,00,000/– ఇవ్వడం జరుగుతుందన్నారు. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో మిగతా మొత్తం ను చెక్కుల రూపంలో జమ చేయబడునని అన్నారు.

# శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో -ఘనంగా వినాయక చవితి వేడుకలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శ్రీరామ్ నగర్ కాలనీ బి బ్లాక్‌లోని శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినాయకుడిని మట్టితో తయారు చేయడం, పెయింటింగ్ వేయడం వంటి సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులకు వినాయక చవితి యొక్క విశిష్టతను వివరిస్తూ ముందుగా గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలు తొలగి విజయాలు లభిస్తాయని చెప్పారు. వినాయకుడిని ప్రతిష్ఠించడం, అనంతరం నీటిలో నిమజ్జనం చేయడం వంటి సంప్రదాయా లను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుధా, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు అర్థికంగా ఎదగాలి

## మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం : లోకల్ గైడ్ :మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం టేకులపల్లిలోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను మంగళవారంజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్దతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ౦వత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళు తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్ఠంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు. నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కస్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్, సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



తుర్కపల్లి ,ఆగస్టు 26 (లోకల్ గైడ్) తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 468 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయినట్లు తెలిపారు. 468 ఇండ్లు గవర్నమెంట్ నియమ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు నిర్మించుకుంటున్నారని అన్నారు. 400 చదరపు అడుగుల నుండి 600 లోపు నిర్మించుకుంటున్నారని అన్నారు. రుస్తాపూర్ గ్రామంలో 12 మంజూరయ్యాయని అన్నారు. లబ్ధిదారుల ఖాతాలోనే డబ్బులు పడుతున్నాయని అన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నాలుగు విడతలుగా లబ్ధిదారుని అకౌంట్లోనే ఐదు లక్షలు జమవుతాయని అన్నారు. లబ్ధిదారులకు ఇల్లు డబ్బులు సకాలంలో ఎకౌంట్లో పడుతున్నాయని, కొందరికి బ్యాంకు ఖాతాలు రెండు ,మూడు ఉండటం వల్ల ఆధార్ అనుసంధానం లేకపోవడం వల్ల డబ్బులు ఖాతాలో ఆలస్యంగా పడుతున్నాయని అన్నారు. పిల్లర్ నుండి పిల్లర్ 400 నుండి 600 చదరపు గజాల లోపే ఉండాలని అన్నారు. లేని పక్షంలో బిల్లు రాదని తెలిపారు. కొందరు కావాలని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్ పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



పాలకుర్తి (లోకల్ గైడ్)లిపాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి మండలంలో పలు శ్రద్ధాంజలి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పాలకుర్తి మండలం గూడూరు, బొమ్మెర, మల్లంపల్లి గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ పేద ప్రజలు వైద్యం కోసం వస్తారు

వారికి మెరుగైన వైద్యం అందించాలి .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ). ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంత పేద ప్రజలే వైద్యం కోసం వస్తారని, వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె మునుగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ అలాగే ఈ డి డి , తదితర ఆమె పరిశీలించారు. సీజనల్ వ్యాధుల తో వచ్చిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధుల రోగుల వివరాలు అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, అలాగే తప్పనిసరిగా ఈ డి డి క్యాలెండర్ ప్రదర్శించాలని, ఏ ఎన్ సి చెకప్ లు రెగ్యులర్ గా నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ తదితరులు ఉన్నారు.

# స్థానికులతో ప్రాణహాని ఉంది.. మీడియా సమావేశంలో ఒంటరి మహిళ ఆవేదన




నిజామాబాదు ,లోకల్ గైడ్ : ఇంటి ప్రహరీ గోడ విషయంలో స్థానికుల నుండి తనకు ప్రాణహాని ఉందని ఒంటరి మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలోని డొంకేశ్వర్ జిజి నడకుడ గ్రామానికి చెందన మాడవేడి గోదావరి తన ఆవేదనను వెలిబుచ్చారు. గ్రామంలోని తన సొంత ఇంటికి సంబంధించి గ్రామపంచాయతీ అనుమతి ప్రకారం ప్రహరీ గోడను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. చుట్టుపక్కల అయితే ఈ గోడను నిర్మించుకోకుండా తమ చుట్టుపక్కల ఉండే కొమరం వెంకటి అతని భార్య నాగమణి, కొమురం లక్ష్మి, మగ్గిడి అలియాస్ బుర్కా రవి, జవ్వాజి రాజేశ్వర్ గౌడ్, జవ్వాజి శేఖర్ గౌడ్, బొంగోని రాజా గౌడ్, మగ్గిడి గంగుబాయిలు అడ్డు తగులుతున్నారని ఆరోపించారు . ఇంటి ప్రహరీ గోడను తొలగించాలని తనను బెదిరిస్తున్న వారి పై చట్టరీత్యా పోలీసులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇటీవల కాలంలో తన ఇంటి వద్దకు వచ్చి వారు తరుచూ గొడవలు చేస్తున్నారని, దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని తనను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె వాపోయారు. దీనిపై నందిపేట పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేయగా పోలీసులు మామూలు కేసుగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని గోదావరి ఆరోపించారు. పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన తనను వేధించడం లేదని, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి నుంచి వారి నుంచి తనకు ఎప్పటికైనా ప్రాణహాని ఉందని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు , జిల్లా పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు

# మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

మట్టి గణపతుల చేసి అవగాహన కల్పించిన విద్యార్థులు.



నిర్మల్ : లోకల్ గైడ్ :మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణ పరిరక్షించుకుందామని నిర్మల్ జిల్లా తానూర్ మండలం భోసి పాఠశాల విద్యార్థులు అన్నారు. మంగళవారం పర్యావరణ రక్షణ కోసం మట్టి గణపతులను పూజించాలని విద్యార్థులందరూ సామూహికంగా మట్టి గణపతలను పాఠశాలలో స్వయంగా తయారు చేశారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి విద్యార్థుల అభిరుచి అభిరుచిని గ్రహించి విద్యార్థుల కు సరిపడా మట్టిని తెప్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ప్రోత్సహించారు. విద్యార్థులందరూ కళాత్మక విద్య బోధించే ఉపాధ్యాయుడు శంకర్ మార్గదర్శకంతో విద్యార్థులందరూ ఉత్సాహంతో పాల్గొని అందమైన మట్టి విగ్రహాలను విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక ఇంట్లో మట్టి గణపతిని పూజించేటట్లు అందరిలో అవగాహన కల్పించాలని,తమ చుట్టుపక్కల వారికి కూడా మీరు ఇంటి వద్ద మట్టి గణపతిని తయారుచేసి పంచాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో పర్యావరణంలో జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరంగాసూచించారు. అనంతరం విద్యార్థులు తాము తయారు చేసిన మట్టి గణనాథులను తమ ఉపాధ్యాయులందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంజయ్ రావు, సుధాకర్, వందన,గంగాధర్, దూర్వత్ రెడ్డి, రామచంధర్, నీలా, గణేష్,శ్రీదేవి,సంగీత, శ్రీధర్ (పీడి), సృజన, రవి, నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు -రవీందర్ యాదవ్

కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలి

భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలి

వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతారు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడి





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని గణనాథున్ని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు వినాయకుడిని పూజిస్తారని అన్నారు. వినాయక మండపాల వద్ద ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేయకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలతో వేడుకలను నిర్వహించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతారని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## పున:ప్రారంభమైన బాబుల్ గావ్ గ్రామ ప్రభుత్వ పాఠశాల.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.




నిర్మల్ : లోకల్ గైడ్ : భైంసా మండలంలోని బాబుల్ గావ్ గ్రామంలో గత 12 సంవత్సరాలుగా మూత పడిన ప్రభుత్వ పాఠశాలను మంగళవారం ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవర్ రాంరావు పటేల్ను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనంతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ అందించడంతో పాటు విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను మన గ్రామంలో లోనే ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లాలో వినాయక ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలని జిల్లా అధికారులు సూచించారు . గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కేంద్రం



కామారెడ్డి పట్టణంలో నెలకొల్పుతున్న వినాయక నిమజ్జనానికి సంబంధించిన రూట్లలో పర్యటించారు . నిమజ్జనం జరిగే టెక్రియాల్ చెరువు వరకు వెళ్లి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు జిల్లాలో వైభవంగా జరుగుతాయని, ఈ ఉత్సవాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో సంతోషంగా పాల్గొంటారని అన్నారు. పండుగ వాతావరణం లో జరిగే ఈ ఉత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అపాయం జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, ఫైర్, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, మత్స్య శాఖ, ఆర్ అండ్ బి తదితర శాఖలు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడవలసినదిగా ఆదేశించినారు. ముఖ్యంగా వర్షాలు అధికంగా కురిచి టేక్రియాల్ చెరువు నిండుగా ఉన్నందున వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతి కలగకుండా మరింత కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్ నాయకులను గణేష్ శోభాయాత్ర సందర్భంగా పూర్తిగా అధికారులతో సహకరించి నిమజ్జన కార్యక్రమం సక్రమంగా జరిగే విధంగా సహకరించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్, ఫిషరీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గట్టుప్పల్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). గట్టుప్పల్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళ వారం ఆమె గట్టుప్పల్ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.గట్టుప్పల్ లోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను ఆమె పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, చదువు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ,సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రాములు, ఎంపీడీవో మాధవరెడ్డి, తదితరులు ఉన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు అందించాలి.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ : లోకల్ గైడ్ :మహిళలు వివిధ రంగాల్లో స్వయం ఉపాధి పొందేలా శిక్షణలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం చించోలి సమీపంలోని మహిళా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ప్రాంగణంలో సర్వంల్, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు, మహిళా సంఘాలు, కిశోర బాలికలు తదితరులకు అనేక శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని, అలాగే పీఎం విశ్వకర్మ పథకం కింద బ్యూటీషియన్, కంప్యూటర్, కుట్టు రంగాల్లో శిక్షణలు పూర్తయ్యాయని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ విజయలక్ష్మి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వయం ఉపాధి కల్పించేలా మహిళలకు కుట్టుమిషన్, అల్లికలు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, పేపర్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్ వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆసక్తి గల మహిళలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి, అధిక సంఖ్యలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు విజయలక్ష్మి, మోహన్ సింగ్, నరసింహారెడ్డి, శంకర్, సిడిపిఓ సరిత, మహిళా ప్రాంగణం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ కుటుంబాన్ని

### పరామర్శించినఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకఅధ్యక్షులుమందకృష్ణ మాదిగ.



కొత్తూరు.లోకల్ గైడ్ :ఇనుముల్ నర్వ గ్రామంలోపెంటనోళ్ళ నరసింహ మాదిగ తండ్రికీర్తిశేషులు పెంటనోళ్ల బాలకిష్టయ్య మాదిగ నిన్న అనారోగ్య కారణాల రీత్యా మరణించగా, ఈరోజు వారి స్వగ్రామానికి చేరుకొని బాలకిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.నిబద్ధత కలిగిన ఉద్యమకారుణ్ణి జాతికి అందించిన బాలకృష్ణయ్య మాదిగ చిరస్మరణీయులని, అనారోగ్య కారణాల రీత్యా అకాల మరణం పొందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారు లేని ఎవరు పూర్చలేనిదని అన్నారు.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జిలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పిరాష్ట్ర సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎం ఎస్ పిజిల్లా అధ్యక్షులు రావుగాళ్ల బాబు మాదిగ, ఎం ఎస్ పినాయకులు కొత్తూరు రమేష్ మాదిగ, బక్కని రవి మాదిగ, పెంటనోళ్ల రవి మాదిగ, ఎర్రగాని మహేష్ మాదిగ, ఎర్ర కృష్ణ మాదిగ, ఎర్ర గణేష్ మాదిగ, సింగదాసరి నరేష్ మాదిగ, మియాపురం సుధాకర్ మాదిగ, మస్కూరి రాజేష్ మాదిగ, నడికుడ అర్జున్ మాదిగ, షాద్ నగర్ నాయకులు మహేందర్ మాదిగ,కల్లేపల్లి బాలరాజ్, చిర్ర శీను, కృష్ణ, అంజయ్య, మహేందర్, నాగభూషణ్, చన్నగళ్ళ శ్రావణ్, రమేష్, సాయి, సంగం శీను, ప్రవీణ్, లింగం, లక్ష్మయ్య, రమేష్, తరుణ్, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు

## రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ




లోకల్ గైడ్ మియాపూర్. :వినాయక చవితి పర్వదినాన్నీ పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేయడం ప్రశంసనీయమని మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ అపార్ట్ మెంట్ లలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వాళ్ళమవుతామని భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని పేర్కొన్నారు. పిఓపి వినాయక విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా వ్యాప్తి చెందుతుందని మట్టి విగ్రహాలని అందరూ పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారా శ్రీను, రాము, కొంచ శివరాజ్ ముదిరాజ్, నరేష్ చారి, వివేక్, నిష్కల్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ, మానకొండూర్‌లో ఉచిత సైకిళ్ల పంపిణీ

### -కేంద్రమంత్రి బండి సంజయ్,-హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేములవాడ, మానకొండూర్ లో సైకిళ్లు



అందజేసారు.ఈ కార్యక్రమాలకు ఉమ్మడి మెదక్, నిజాంబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ అందిస్తున్న సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలి అని, పాఠశాలకు సులభంగా వెళ్లి చదువులో రాణించాలి అని అన్నారు. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే విధంగా శ్రమించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు, స్థానిక నేతలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి.

### ప్రీస్కూల్లో అంగన్వాడీలకే అప్పగించాలి..

### అంగన్వాడి షాద్నగర్ ప్రాజెక్టు మహాసభలో నాయకులు డిమాండ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఈరోజు సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ షాద్ నగర్ ప్రాజెక్ట్ మహాసభ పెన్షనర్ భవన్ లో నిర్వహించడం జరిగింది సిఐటియు సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు%×% ఎన్ .



రాజు , అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యలపై ఎన్నికల ముందు వారి సమస్యలపై సమ్మెబాట పట్టి వారి సమస్యలు పరిష్కరించాలని ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వేతనం. 26000 పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి నూతన భవనాలు లాప్టాప్స్ పని భారం అనేక సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఇప్పటికీ రెండు సంవత్సరాల కాలం గడుస్తోంది ఇకనైనా వెంటనే అంగన్వాడీ టీచర్స్ ఆయన సమస్యలు పరిష్కరించకపోతే మనమందరం మన హక్కుల కోసం ఆందోళన పోరాటాలకి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.అంగన్వాడి షాద్ నగర్ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నికఅధ్యక్షురాలు జయమ్మ కార్యదర్శి ఊర్మిళకోశాధికారి శ్రీదేవి ఉపాధ్యక్షురాలు అరుణ. జయమ్మ సహాయ కార్యదర్శి సంతోష .జయమ్మకమిటీ సభ్యులు. 20 మంది మొత్తం కమిటీ 27 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. బి. సాయిబాబా.బి. శ్రీనివాస్ వ్య కా స జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్ హాజరయ్యారు

## సమీకృత జిల్లా కార్యాలయంలో మట్టి గణపతుల పంపిణీ




కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లో జనహిత గణేష్ మండలి 9వ వార్షికోత్సవమును పురస్కరించుకొని మంగళవారం రోజున జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణి. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతులను అందచేశారు.అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు . ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణహితమైన మట్టి గణపతి లను పూజించడం మంచి సాంప్రదాయమని అన్నారు . అదేవిధంగా ఉద్యోగులకు ,జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా టీజీవోస్ సంఘం అధ్యక్షులు దేవేందర్,టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం . నాగరాజు, కార్యవర్గ సభ్యులు,టీజీఓస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి , కార్యవర్గ సభ్యులు,వివిధ శాఖల అధికారులు అధికారులు,కామారెడ్డి జిల్లా ట్రెసా కార్యవర్గ సభ్యులు, జిల్లా క్లాస్ ఫోర్ సంఘం కార్యవర్గ సభ్యులు,సమీకృత జిల్లా కార్యాలయాల ఉద్యోగులు ,జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

### ఆన్లైన్ లో ఉన్నటువంటి ఇబ్బందుల సవరించాలి

### షాద్ నగర్ ఏ ఎల్ ఓ కార్యాలయం ముందు మన కార్మికుల ధర్నా.



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాద్నగర్ ఏఎల్ఓ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో ఉద్దేశించి సీఐటీయూ జిల్లా



అధ్యక్షుడు ఎన్ రాజు. బీసీ డబ్ల్యూ యు రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్రావు లు మాట్లాడుతూ ఆన్లైన్ లో అన్నీ అప్లికేషన్స్ గానీ, క్లైమ్స్, రెన్యూవల్స్ 2009 నుంచి కార్డులు కూడా రినివల్స్ చేయాలి. ఆధార్ లింక్స్ ఎఎల్ త్వరగా చేయాలి. పేరు తప్పుగా పడిన వాటిని ఎఎస్ఓ గారే సరి చేయాలి. చాలానాలో ఫోటోలు రావడం లేదు. ఆన్లైన్ పోర్టర్ రావడం లేదు అనీ ఏఎల్ లకు ఇబ్బందిగా ఉంది. దానిని వెంటనే సరి చేయాలి. దీని వలన క్లైమ్స్ నమోదుచేసుకున్న కార్మికులు, కొత్త కార్డులు తీసుకోవాలని అనుకున్న కార్మికులు, రెన్యూవల్స్ చేసుకోవాలని ఆనుకున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆన్లైన్ కోసం కార్మికులు తమ కాలయాపనతో పాటు వారు రోజువారి కూలీ అర్థిక ఇబ్బందులు ఎదుర్కొటుంన్నారు. ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏ ఎల్ వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మెడ్చల్ జోన్‌లో గణేష్ బందోబస్తు ఏర్పాట్లు

### -పరిశీలించిన డీసీపీ ఎన్.కోటిరెడ్డి





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలో గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా మెడ్చల్ డీసీపీ ఎన్.కోటి రెడ్డి మంగళవారం కట్ట మైసమ్మ చెరువు, బేబీ పాండ్ సూరారం పీఎస్ పరిధి లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ..భక్తుల సౌకర్యార్థం క్రేన్లు, లైటింగ్, బ్యారికేడ్లు, త్రాగునీరు, శానిటేషన్, మెడికల్ సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అవసరమైతే అదనపు క్రేన్ కూడా అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో పనిచేసి శాంతి భద్రతల మధ్య గణేష్ నిమజ్జనాలు సాఫీగా జరుగాలని డీసీపీ ఆదేశించారు. ఇందుకోసం సీసీ కెమెరాలు, డయల్-100 మానిటరింగ్, కనిపించే పోలీసింగ్ వంటి చర్యలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శంకర్ రెడ్డి, ఇన్స్ పెక్టర్ సుధీర్ (సూరారం), శ్రీనివాస్ (జీడిమెట్ల ట్రాఫిక్) తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సరఫరాలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు

### బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 27 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని స్థానిక తెలంగాణ జాగృతి కార్యాలం ముందు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసిన పూర్తి స్థాయిలో యూరియా నిలువలు లేకపోవడంతో రైతులు తీవ్ర స్థాయిలో ఇక్కట్లను ఎదుర్కొంటుంటే, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు చోద్యం చూస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైన నెట్టే ప్రయత్నం చేస్తూ రాష్ట్రంలోని రైతాంగాన్ని మరియు రైతులని మోసం చేస్తూ రైతు వ్యతిరేక విధానాలు నడుపుతున్న టువంటి రేవంత్ సర్కార్ ఇక నైనా రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చాలని గణేష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎరువుల కొరత పైన ముందు చూపు లేకపోవడం వ్యవసాయ రంగంపై అవగాహన లేకపోవడం వలనే నేడు రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రోడ్లపైకి రైతన్నలు వచ్చి నిరసనలు తెలుపుతున్న కాంగ్రెస్ తరపున చోద్యం చూస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో నాడు కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న 10 సంవత్సరాలలో ఏనాడు రైతులకు యూరియా కొలతలు లేకుండా పూర్తి ప్రణాళికతో రైతులకు సకాలంలో అందించిన బి పార్టీ, కేసిఆర్ ప్రభుత్వం.గత ప్రభుత్వంలో రైతులకు నిరంతర 24 గంటల విద్యుత్ అందించి,రైతులకు పంట వేసుకునే సమయానికి రైతుబంధు డబ్బులు వేసేవారు ,నాడు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి పంటకు ముందు రైతుబంధు డబ్బులు వస్తే, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు డబ్బులు వేస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు చనిపోయిన రైతులకు రైతు బీమా 5 లక్షల రైతు మరణించిన వారం రోజుల్లో చెక్కులు వచ్చేవని, కేసీఆర్ ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగం పైన సదస్సులు నిర్వహించి పల్లె పల్లెకు రైతు వేదికలను నిర్మించి, వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి, వ్యవసాయ రంగాన్ని రైతులకు అండగా నిలిస్తే.నేటి కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం మాత్రం రైతన్న నడ్డి విరిగే విధంగా ఎప్పుడొస్తుందో కరెంటు ఎప్పుడు పోతుందో తెలియక ఎమర్జెన్సీ కాలాన్ని తలపిస్తుంది.రాష్ట్రంలో రైతులకు సమయానికి రైతుబంధు డబ్బులు పడక రైతు పెట్టుబడికి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చి వ్యవసాయ రంగంపై ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని చాటాలని ధారమోని గణేష్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే వడ్లకు క్వింటాలకు 500 రూపాయల చొప్పున అదనంగా ఇస్తామని చెప్పి ,రాష్ట్రంలోని రైతులు వడ్లను అమ్మి రెండు నెలలు పైబడిన నేటికీ రైతులకు బోనస్ డబ్బులు ఒక్క రూపాయి కూడా రాకపోవడం దీనిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించకపోవడం సిగ్గుచేటు. వెంటనే వడ్లకు బోనస్ డబ్బులను విడుదల చేయాలనీ తెలంగాణ జాగృతి తరపున గణేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజయ్య , పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, తెలంగాణ జాగృతి నాయకులు పెరుమాళ్ళ కృష్ణ,ఆంజనేయులు, నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 27 (కల్వకుర్తి) తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో సిరిగిరి ప్రమీలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సాను భూతి తెలుపుతూ 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీశైలం, పాండు, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, రాఘవులు, రంగయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# దోమకొండలో క్రీడలు ప్రారంభం



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జాతీయ క్రీడలు ఫోర్ట్ వారి సహకారం తో మంగవారం ప్రారంభించారు . మండలంలోని 10 పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఇట్టి పోటీల్లో పాల్గొన్నారు . తదుపరి మండల కేంద్రం లోని బాలుర



పాఠశాల ను సందర్శించారు . ఇందులో భాగంగా ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు . తరువాత స్టూడెంట్స్ హాజరు పరిశీలించారు . పాఠశాలలో మధ్యానం భోజనం పిల్లలతో కలిసి వారికి మెనూ ప్రకారం ఆహారం అందించాలని సంబంధిత ఇంచార్జి హెడ్ మాస్టర్ గని ఆదేశించారు. అక్కడ ఉన్న పరిస్థితులను చూసి హర్షం వ్యక్తం చేసారు . ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ సుధాకర్, ఎంఈఓ విజయకుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ మానిక, యస్ ఐ హాజరయ్యారు .

# ప్లాస్టర్ అఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి హాని జరుగుతుంది

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 27 (కల్వకుర్తి) కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఇండ్లలో గణపతిని పూజించే వారంతా మన పురాతన, శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని, రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్ధం.మన ఆరోగ్యం, ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు

# దివ్యాంగుల ఉపకరణాల నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన,



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పాత డీఈవో ఆఫీస్ ప్రాంగణం లో గల భవితా కేంద్రంలో జిల్లా పరిధిలోని దివ్యాంగ బాలబాలికల కొరకు సమగ్ర శిక్ష మరియు వారి సౌజన్యంతో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం గౌరవ జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యి దివ్యాంగ బాలబాలికల కొరకు అందిస్తున్నటువంటి సౌకర్యాలు, విద్యా అభివృద్ధి కార్యక్రమాలు వంటి అనేక విషయాల గురించి మాట్లాడుతూ వైకల్యాలు కలిగిన విద్యార్థులు కూడా సాధారణ విద్యార్థులతో పాటు అన్ని రంగాలలో ఎదగాలని, అందుకు అవసరమగు ప్రతి సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్నామని .అదేవిధంగా సమాజంలోని ప్రతి



ఒక్కరు... తల్లిదండ్రులు వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వెంకటయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష తరఫున జిల్లా పరిధిలోని దివ్యాంగ బాల బాలికల కొరకు గత మూడు సంవత్సరాల నుండి ఉచిత ఉపకరణాలు, పాఠశాలకు వచ్చేందుకు అవసరమగు అలవెన్సు, మధ్యాహ్న భోజనం మరియు ఫిజియోథెరపీ సేవలు,%×జు-ౖా% లచే ప్రత్యేక విద్యా బోధన అందిస్తున్నామని, వీటి వలన ఎంతోమంది వైకల్యాలు కలిగిన విద్యార్థులు వారి వైకల్యాలను అధిగమించి పురోగతి సాధించారని, ఇందుకు సహకరించిన జిల్లా పరిధిలోని ప్రతి %×జు-ౖా% లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి,డాక్టర్లు ,కిరణ్ కుమార్, ఫిజియోథెరపీ డాక్టర్ ఆనంద్ కుమార్,%×జు-ౖా% లు ,103 మంది దివ్యాంగ బాల బాలికలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ నిర్ధారణ శిబిరం ద్వారా అర్హులైన వారికి అవసరమగు ఉపకారణాలను త్వరలోనే అందిస్తామని తెలియజేశారు.గమనిక: నేటి కార్యక్రమానికి హాజరుకాని దివ్యంగా బాలబాలికలు(0-18) ఎవరైనా ఉంటే అట్టివారు బుధవారం తేదీ 28 నాడు అచ్చంపేట మండల విద్యాధికారి కార్యాలయం ప్రాంగణంలో గల భవిత కేంద్రం దగ్గర జరగబోయే %ూూ×వీజూ% శిబిరానికి హాజరవ్వవచ్చు.

# పరిగి రోడ్డు విస్తరణ, ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు రూ.5.50 కోట్లు..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ.5.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ కూడలి నుంచి కిషన్ నగర్ రోడ్డు వరకు ఉన్న రహదారి బాగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వాహనాల రద్దీ పెరిగి ఇరకాటంగా మారిందని, అదేవిధంగా లీకేజీలతో, భారీ వాహనాలతో గుంతలు పడి అత్యంత అధ్వానంగా తయారైందని అన్నారు. దీనిని బాగు చేసే నిమిత్తం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. త్వరలోనే రహదారి పనులను ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణకు కూడా వ్యాపారంతో మాట్లాడుతున్నామని అది కూడా త్వరలోనే తేలుస్తామని వెల్లడించారు. పరిగి రోడ్డును పునరుద్ధరించడంతోపాటు మధ్యలో అడుగడుగున ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు..

# ఆకాశమంత ఎత్తైన విగ్రహాలు కాదు. మట్టి వినాయకులను పూజించాలి.!

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగం వల్ల మానవ మనుగడకు ముప్పు.
- డీజే సౌండ్ సిస్టం వల్ల ప్రమాదం పొంచి ఉన్నది.
- ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో డిఎస్పి బుర్రి శ్రీనివాసులు.



లోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) పట్టణ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి మల్లేష్, శ్రీశైలం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు, ఆర్టీసీ డిఎం యాదయ్య, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా మనం నదులను, చెరువులను కలుషితం చేయకుండా ప్రకృతికి మేలు చేస్తున్నాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిని మాత్రమే కాకుండా మానవ ఆరోగ్యానికీ హానికరంగా మారుతున్నాయి. అందువల్ల, ఈ విధమైన కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. జర్నలిస్టులు వార్తలు అందించేవారే కాకుండా, సమాజాన్ని మార్గనిర్దేశనం చేసే బాధ్యతా మూర్తులు కూడా అని ఈ కార్యక్రమం ద్వారా వారు చూపిన చొరవ అభినందనీయమన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో మట్టి వినాయకులను స్వీకరించి పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలన్నారు. డీజే సౌండ్స్ వాడటం వల్ల వృద్ధులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా భక్తి భావంతో పూజలు అందించి సహృదయంతో మంచి వాతావరణంలో అందరూ కలిసిమెలిసి నిమర్జనం కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ జోగమ్మ, టీయూడబ్ల్యూజే (ఐజేయు ) ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, ఉపాధ్యక్షులు ధర్వేశ్, సీనియర్ పాత్రికేయులు కందికొండ మోహన్, హకీం కిషోర్, ప్రసాద్ సాగర్, భరత్, ఫోటోగ్రాఫర్ భూషిపాగా శ్రీను, గంధం ప్రసాద్, నేతాజీ గౌడ్, అంతటి బాలు, మహ్మద్, బుశెట్టి హర్ష తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి.

## డిఎంకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్గొండ డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎం నరసింహయ్య ఎస్.కె గులాం రసూల్ కోరారు. మంగళవారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు ) నల్లగొండ డిపో కమిటీ తరపున డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహయ్య, గులాం రసూల్ మాట్లాడుతూ నిజాం కాలం నాడు నిర్ణయించిన పెన్సిల్ అలవెన్స్ 6 రూపాయలు నేటికీ కొనసాగుతుందని అది వెయ్యి రూపాయలు పెంచాలని, ఈ సంవత్సరం జనవరి 1 నుండి పెరిగిన డిఏ 48.6% ప్రకారం లెక్క కట్టించి ఓటి ఇవ్వాలని, 2018-19 సంవత్సరం సంబంధించిన యూనిఫామ్స్ ఇచ్చారని దానికి సంబంధించిన కుట్టుకూలీ ఇవ్వలేదని అవి వెంటనే ఇవ్వాలని కోరారు, ఇంటర్ స్టేట్ మహాలక్ష్మి టిక్కెట్లు స్టేట్ బార్డర్ వరకు వచ్చే విధంగా సాఫ్ట్వేర్ సరిచేసి ఇవ్వాలని కోరారు. 2014 నుండి 2024 వరకు లీవ్ ఇన్ క్యాష్మెంట్ డబ్బులు దసరా కానుకగా కార్మికులకు అందించాలని, డి ఎం ఆఫీసులో, పర్సనల్ డిపార్ట్మెంట్లో క్లర్క్ పోస్టులు ఖాళీగా ఉండడం వలన డ్రైవర్ ,కండక్టర్లకు సర్వీస్ అందించలేకపోతున్నారని ఖాళీ పోస్టులలో జూనియర్ అసిస్టెంట్ గా పాస్ అయిన వారి తో భర్తీ చేయాలని కోరారు. అన్ని 141 లా మీద సర్వీస్ షెడ్యూల్లో ఓటి వచ్చే విధంగా చేయాలని ,ఇన్కమింగ్, అవుట్ గోయింగ్ గేట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రైవేటు వాహనాలను అరికట్టాలని, కొత్తగా డ్యూటీ చార్ట్ వేయకపోవడం వలన సీనియర్ డ్రైవర్లు, కండక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్యూటీ చార్ట్ వేయించాలని కోరారు. మహాలక్ష్మి స్కీం ప్రారంభించిన నాటి నుండి ప్రయాణికుల రద్దీ పెరిగి రన్నింగ్ టైమ్స్ సరిపోవడం లేదని అన్ని రూట్లు సర్వే చేసి రన్నింగ్ టైం ఫిక్స్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రికల్ వెహికల్ జేబీఎం డ్రైవర్ల కు గుర్తింపు కార్డు ఇవ్వాలని, జేబీఎం డ్రైవర్ లకు పర్మినెంట్ చార్ట్ వేస్తే రూటు అవగాహన ఉంటుందని, దీనివలన సంస్థకు ఈపీకే పెరుగుతుందని తెలిపారు. పై కార్మికుల సమస్యలను సౌహృదయముతో అర్థం చేసుకొని పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు డిపో అధ్యక్ష కార్యదర్శులు ఏం నరసింహయ్య ఎస్ కే గులాం రసూల్ లు విజ్ఞప్తి చేశారు.



# ఈ నెలాఖరు వరకు జిల్లాలో క్రీడలు



కామారెడ్డి ,లోక్లా గైడ్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క్రీడలు విభాగం హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 23 నుండి 31 వరకు వివిధ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు . జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి సహకారంతో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినము పురస్కరించుకొని ఈనెల 23 నుంచి 31 వరకు వివిధ రకాల ఈవెంట్స్ నిర్వహిస్తున్నాట్లు తెలిపారు . ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 7 గంటలకు కామారెడ్డి మునిసిపల్ కార్యాలయం నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి , రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ కాగడా వెలిగించి పచ్చ జెండా ఊపి 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా౹౹జైపాల్ రెడ్డి , సెక్రెటరీ డా౹౹ అనిల్ కుమార్ , అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి , ఎస్జీఎఫ్ కార్యదర్శి హీరాలాల్, క్రీడా సంఘాల కార్యదర్శులు, జిల్లా వ్యాయమ ఉపాధ్యయులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇతర క్రీడా సంఘం అధ్యక్ష/కార్యదర్శులు, కళాశాల విద్యార్థులు, ఆర్మీ శిక్షణ పొందుతున్న యువకులు తదితరులు సుమారు 2కే రన్ లో పాల్గొన్నారు.



# నిడమనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో నిడమనూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది.అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి రౌడీ షీటర్స్ వివరాల పై వివరాలు అడిగి తనికి చేసి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.గ్రామ పోలీసు అధికారులు ఆయా గ్రామాలకు ప్రతి రోజు సందర్శించి నేర నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ దొంగతనాల నివారకు స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,హాలియా సిఐ సతీష్ రెడ్డి, నిడ్మనూర్ యస్ఐ సురేష్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# గణపతి పూజకు వేళాయరా....

సర్వం సిద్ధమైన వినాయక మండపాలు

మామిడి తోరణాలతో అలంకరించిన మండపాలు

పట్టణ వీధుల్లో వినాయక పూజలకు ఉపయోగించే

పూజా సామాగ్రి, 21 రకాల పత్రి

పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి విగ్రహాలు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం( లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి ): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో వినాయక మండపాలు సర్వం సిద్ధమయ్యాయి. కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్ల లోను ఔత్సాహిక భక్తులు ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా మండపాలను భక్తులు మండప నిర్వహకులు మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. వినాయక చవితి సందర్భంగా మండప నిర్వాహకులు పట్టణ ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆయా మండపాల్లో నిర్వాహకులు భారీ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు కోరిన వెంటనే ఆయా ప్రాంతాల్లోని రాజకీయ నాయకులు, దైవభక్తి కలిగిన వ్యక్తులు విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరించారు.





## గణపతి పూజకు అవసరమైన పత్రి విక్రయాలు

వినాయక చవితి సందర్భంగా నిర్వహించునున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసుకున్నారు. మండపాల్లోనూ, భక్తుల ఇళ్లలోనూ విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించేందుకు అవసరమైన పత్రిని పట్టణానికి సమీపంలో గల గ్రామీణ ప్రాంతాల నుంచి అనేకమంది వ్యాపారులు మామిడాకు తో పాటు ఇతర రకాల ఆకులను వీధుల్లో విక్రయిస్తున్నారు. గత రెండు రోజులుగా విధులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అంతేగాక ఏర్పాటుచేసిన షాంపుల్లో పూజా ద్రవ్యాలు లభిస్తున్నాయి. ప్రకృతిలో లభ్యమయ్యే ఆకులు అలమలతో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సూచన మేరకు పర్యావరణ శాఖ అధికారులు, కార్పొరేషన్ అధికారులు, ఇతర పర్యావరణ ప్రేమికులు భక్తులకు మట్టి విగ్రహాలను చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం కూడా కార్మిక వర్గానికి, ఉద్యోగులకు మట్టి విగ్రహం పంపిణీ చేయడం జరుగుతుంది. కార్మిక వాడల్లో కూడా మట్టి విగ్రహాలతోనే పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సంబంధిత శాఖల అధికారులు సూచనలు చేస్తున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నుంచి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా భక్తులకు మట్టి విగ్రహాలను అందించారు.ఈనెల 27 నుండి సెప్టెంబర్ ఆరో తేదీ వరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ, కొత్తగూడెం పట్టణం నందు వేంచేసియున్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానం నందు ఈనెల 27నుండి సెప్టెంబర్ 6వ తేదీ వరకు 11 రోజులు జరుపబడు శ్రీ గణపతి నవరాత్ర బ్రహ్మోత్సవములు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సందర్భముగా 27వ తేదీ ఉదయం.09:30 నిమిషాలకు కలశస్థాపన ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారిచే ప్రారంభించడం జరుగుతుంది.ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించగలరని ఆ దేవాలయ ఈవో రజిని కుమారి కోరారు. కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు పొల్యూషన్ బోర్డ్ వారి సహకారంతో దేవాలయంలో, వివేకానంద విద్యాలయం విద్యార్థుల చేత మట్టి వినాయకులు పంపిణీ చేశారు

## పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతినే పూజిద్దాం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పర్యావరణ పరిరక్షణకై ప్రజలంతా మట్టి గణపతులనే పూజించాలని బెల్లంపల్లి బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత పిలుపునిచ్చారు.మంగళవారం మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరు మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించి పర్యావరణాన్ని రక్షించుకోవాలని ఉద్దేశంతో మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు,భక్తులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్



నిజామాబాద్, లోకల్ గైడ్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

## ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని



వార్డులు,ల్యాబ్,రిజిస్టర్లు,మందుల నిల్వలు,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉంటు ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు.ఆసుపత్రిలోని వార్డులు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.అదేవిదంగా మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని,అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు మంచినీళ్లు అందజేసి ఎందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల,జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత,తరగతి గదులు,వంటశాల,పరిసరాలు పరిశీలించారు.విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు,విద్యుత్,మూత్రశాలలు,ప్రహరీ గోడలు,అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.వంట సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని,వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పాఠశాలలో పాడైన ఆర్ఓ ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యార్థులకు,10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు.విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.

## సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ఫోటో జర్నలిస్టులకు సన్మానం



నల్గొండ జిల్లా లోకల్ గైడ్ :కేంద్రంలోని మంగళవారం సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకర మల్లేష్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి నల్గొండ ఉత్తమ ఫోటోగ్రాఫర్ల జర్నలిస్టులకు ముచ్చర్ల విజయ్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్, బజరంగ్ ప్రసాద్ సాక్షి ఫోటోగ్రాఫర్, ముచ్చర్ల శ్రీను అన్స్ ఇండియా ఫోటోగ్రాఫర్ కారింగు శ్రీను మనం ఫోటోగ్రాఫర్, కారింగ్ వెంకన్న నవతెలంగాణ ఫోటోగ్రాఫర్ లకు సన్మానం చేసి వారు మాట్లాడారు భవిష్యత్తులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని అవార్డులు గెలుపొందాలని, ఆకాంక్షించారు

## నిజామాబాదు కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ




నిజామాబాద్, లోకల్ గైడ్ : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో మంగళవారం బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ప్రభు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌నగర్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### ముఖ్యఅతిథి..జంగం గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రశాంత్‌నగర్, కొత్తగూడ నేరెళ్ల చెరువు వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జంగం గౌడ్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ నిర్వహించింది. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ పదాధికారులు సుబ్బారావు, కెఎస్ఎన్ రాజు, శంకర్, పాల్గొని స్థానిక భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా జంగం గౌడ్‌మాట్లాడుతూ. వినాయక విగ్రహాలను మట్టితో తయారు చేసి ఇంటివద్దనే నిమజ్జనం చేయడం ద్వారా చెరువులు, సరస్సులు కాలుష్యానికి గురికాకుండా కాపాడవచ్చని తెలిపారు. మట్టి విగ్రహాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు కూడా శుభ్రమైన వాతావరణం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణహిత ఉత్సవాలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించండి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పర్యావరణ పరిరక్షణకు భక్తులు మట్టి గణపతిని పూజించి పర్యావరణ రక్షణలో భాగంగా తమ వంతు పాత్ర వహించాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పిలుపునిచ్చారు. మంగళవారం దేవదాయ ధర్మాదాయ శాఖ నేతృతంలో బుగ్గ రాజరాజేశ్వరి దేవి స్వామి దేవాలయం నిర్వహణలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజలకు మట్టి విగ్రహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓలు బాపిరెడ్డి,పెండ్యాల వామన్ రావు,వైభవ్,టిపిసిసి ప్రచార కమిటీ కార్యదర్శి నాతరి స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిబంధనలు మేరకు జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ కోరారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పట్టణంలోని అన్ని మున్సిపల్ గణేష్ మండపాల ఇంచార్జిలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ప్రధాన భాద్యత ఆయా మండపాల నిర్వాహకులదే అని అన్నారు.గణేష్ చవితి పండుగ ప్రారంభం నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు అన్ని మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్ క్రిష్ణ,ఎలక్ట్రికల్ డిఈ రాజశేఖర్,రూరల్,వన్ టౌన్ సిఐలు శ్రీనివాసరావు,సిహెచ్ హనోక్ పలువురు అధికారులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులనే పూజించండి....

### బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో దాతలు,సభ్యుల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతి లోనే పూజిద్దామని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద భక్తులకు ఉచితంగా మంగళవారం 801మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ హాజరై పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలందరు మట్టి గణపతులనే పూజించాలని కోరారు.ప్రతి సంవత్సరం జనహిత సేవా సమితి వారు మట్టి గణపతులు పంపిణీ చేయడం అభినందనీయం అని జనహిత సేవా సమితి సేవలను అభినందించారు.జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు జనహిత సేవా సమితి ఆవిర్భావం నుండి గత తొమ్మిది సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కొరకు దాతల సహకారంతో మట్టి గణపతులు పంపిణీ చేస్తున్నామని,దాతల సహకారంతో సుమారు 801మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేసినట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలు రసాయనాలతో కూడిన పిఓపి విగ్రహాలు కాకుండా మట్టి గణపతులు పూజించి పర్యావరణ పరిరక్షణ కొరకు సహకరించాలని కోరారు.మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమం కొరకు సహకారం అందించిన దాతలకి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ శ్రీనివాస రావు,ఫారెస్టు బీట్ ఆఫీసర్ శంకర్ రాథోడ్,మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు,జనహిత సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు రెవెన్యూ ఉద్యోగుల కృషి

### 16 ఏళ్లుగా మట్టి వినాయకుల పంపిణీస్టార్

నిజామాబాదు ,లోకల్ గైడ్ : గత పదహారు సంవత్సరములుగా మట్టి వినాయకులను జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తున్నారు. పీ వో పీ వినాయకులు, రంగు రంగుల వినాయకులను మాత్రమే ఎంపిక చేసిన తరుణంలో మట్టి వినాయకులను కూడా రంగు రంగులుగా ఎంతో అందంగా ఉన్నావని తెలియజేస్తున్నారు . తమ వంతుగా మట్టి వినాయకుల ద్వారా ప్రజలను జాగృతం చేసింది ' హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్' . దీని వ్యవస్థాపక అధ్యక్షుడు రమణ్‌రెడ్డి. మరియు కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు కలిసి దీన్ని ఏర్పాటు చేశారు . రెవెన్యూ శాఖలో ఎంతో బిజీబిజీగా ఉన్నా, ఓ వైపు పర్యావరణ పరిరక్షణ...మరోవైపు సామాజిక సేవ, పేదలకు అండగా నిలిచేందుకు ఈ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వేదికగా తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ టి . వినయ్ కృష్ణ రెడ్డి లచే మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. అంతే కాదు తమ అసోసియేషన్ తరుపున పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు ఆర్థికంగా సాయపడుతూ వారికి అండగా నిలుస్తున్నామన్నారు .రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం చేసేందుకు విరివిగా క్యాంపులు పెట్టి పలువురి చేత ప్రశంసలు అందుకుంటున్నారు.ఒక మంచి ఆలోచనతో ప్రారంభమైన ఈ మట్టి వినాయకుల వితరణ కార్యక్రమం ఇప్పుడు విస్తరించిందని అన్నారు . చాలా మంది ముందుకు వచ్చి తాము కూడా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం ప్రారంభిడం హర్షించదగ్గ విషయమన్నారు . రెవెన్యూ ఉద్యోగులు ఎంతో బిజీగా ఉన్న ఇలా సామాజిక సేవలో మమేకం కావడం పట్ల ఉద్యోగులు ఎంతో సంతోషముగా ఉన్నారు.ఇట్టి కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కిరణ్ కుమార్ , నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ , కలెక్టరేట్ ఏవో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కుమార్ , కోశాధికారి విజయ్ కాంత్ రావు ,ఉపాధ్యక్షులు భూపతి ప్రభు , కలెక్టరేట్ సూపరిండెంట్ శ్రీనివాసరావు , డిచ్పల్లి తహసిల్దార్ సతీష్ రెడ్డి , కలెక్టరేట్ ఉద్యోగులు రవీందర్ రెడ్డి , సంతోష్, ప్రవీణ్ కుమార్ సహచర ఉద్యోగులందరు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ



వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్:సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకునిమంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుధీర్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి అధికారులకు,ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా లో 12000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి"గణపతి విగ్రహాలను చెరువుల మట్టి తో తయారు చేసి చెరువు లోనే నిమజ్జనం చేద్దాం" పోస్టర్ ను విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ సిధార్థ, జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, డి టి డి ఓ కమలాకర్ రెడ్డివివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## హరిత గణపతుల పంపిణీ అభినందనీయం....

### సబ్ కలెక్టర్ మనోజ్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) భక్తులకు హరిత గణపతుల పంపిణీ అభినందనీయం అని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు.మంగళవారం అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1150 మట్టి గణపతుల ప్రతిమల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత19సంవత్సరాలు నుండి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులు హరిత గణపతులు పంపిణీ చేస్తున్న సేవా సంస్థ సభ్యులను అభినందించారు.వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఆర్ఐ ఎజాజ్దోదీన్,మాజీ ఎంపీపీ సిరంగి శంకర్,సేవా సంస్థ సలహాదారులు శేషగిరి చంద్రశేఖర్,రమేష్,శంకరయ్య,సభ్యులు ప్రవీణ్,విగ్నేష్,శ్రీనివాస్,విజయ్,వాసవి క్లబ్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్,కార్యదర్శి మణికృష్ణ,కోశాధికారి మహేష్,మాజీ అధ్యక్షులు కాసం భాస్కర్,రేగొండ సంతోష్,బానేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ

### భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిద్దాం...విఘ్నాలు తొలగాలని ప్రార్థిద్దాం



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 21వ వార్డులో బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో వినాయక పూజకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందని, ప్రతి శుభకార్యానికి ముందు వినాయక పూజ చేసే ఆచారం మన సాంప్రదాయ మహిమాన్వితం అని అన్నారు. ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందుతుందని, విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం ఉన్నందునే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదు

### అధికారులు రైతులకు భరోసా ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:మంగళవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం జిల్లాలో 19764 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఇప్పటివరకు 19534 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందన్నారు. వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 1080 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరల కుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో 1000 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.ఈసమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు ప్రసన్న లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాల లో కొత్త కోర్సుల కు స్పాట్ అడ్మిషన్లు ఐటిఐ దరఖాస్తులకు ఈనెల 30 వరకు పొడిగింపు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ ఐటిఐ కాలేజీలో కొత్త కోర్సుల కు స్పాట్ అడ్మిషన్లకు గాను దరఖాస్తుల గడువును ఈనెల 30 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ బి .సక్రు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సర గాను కొత్త కోర్సులను డ్రోన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆన్ టెక్నీషియన్ వంటి టెక్నికల్ కోర్సులలోనూ ఈ సంవత్సరం ప్రవేశాలు ప్రారంభించబడ్డాయని పదవ తరగతి పాస్ అయ్యి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దివ్యాంగుల కోటాలో కొన్ని సీట్లు కేటాయించా బడ్డాయి అన్నారు. ఈ సీట్లు కూడా సదరం సర్టిఫికెట్లు ఉపయోగించి దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అడ్మిషన్ల పోస్టర్లు ఆవిష్కరించారు.మరిన్ని వివరాలకు ములుగు రోడ్డు లోని ఐటిఐ కాలేజీలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు ఈ కార్యక్రమంలో వివిధ ఐటిఐ కళాశాల ల ప్రిన్సిపల్ పాల్గొన్నారు

## వినాయక విగ్రహం అందజేసి యువతలో ఐక్యత స్ఫూర్తి నింపిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెట్ట నాగేష్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం మోత్కుల గూడ గ్రామంలో శివాజీ యూత్ సభ్యులకు బిఆర్ఎస్ యువ నేత జెట్ట నాగేష్ వినాయకుడి విగ్రహాన్ని అందజేయడం విశేషంగా మారింది. గ్రామ యువత ఆత్మీయతతో, ఐక్యతతో ముందుకు సాగేందుకు ఇది ఒక శుభసంకేతంగా నిలిచింది. ఈ సందర్భంగా జెట్ట నాగేష్ మాట్లాడుతూ…యువతే ఈరోజు సమాజానికి బలం. వారి ఆలోచనలు, వారి కృషి రేపటి సమాజానికి దారి చూపుతాయి. వినాయకుడు విద్య, విజయం, శుభారంభాలకు ప్రతీక.ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ యువతపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.శివాజీ యూత్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ…గ్రామ యువతను ప్రోత్సహిస్తూ, ఆధ్యాత్మికతతో కూడిన వినాయకుడి విగ్రహం అందజేయడం మాకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. జెట్ట నాగేష్ లాంటి నాయకులు ఎల్లప్పుడూ మాకు దారి చూపుతారని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. శివాజీ యూత్ యువకులు వినాయక చవితి వేడుకలకు సిద్ధమవుతుండగా, గ్రామ ప్రజల్లో స్ఫూర్తి, ఐక్యత వాతావరణం నెలకొంది.

## వర్ష నష్టం అంచనాలు సిద్ధం చేయండి. జిల్లా కలెక్టర్ ఆదేశం.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంటలు, రహదారులు, భవనాలకు అధిక నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాఖల వారీగా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖలకు సంబంధించిన వరద నష్టం, సర్వే తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై ప్రతి శాఖ క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 29 లోపు సర్వే పూర్తి చేసి నివేదికను అందజేయాలని, అలాగే సంబంధిత శాఖల హెచ్‌వోడీలకు కూడా నివేదికలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి రాజ నర్సయ్య, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండపాల ఏర్పాటులో మున్సిపాలిటీ నిబంధనలు పాటించాలిమున్సిపల్ కమీషనర్ నాగరాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట : లోకల్ గైడ్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను మున్సిపాలిటీ నిబంధనలు పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అశ్వారావుపేట మున్సిపల్ కమీషనర్ నాగరాజు పిలుపునిచ్చారు. గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ పేరు, ప్రాంతం, ఉత్సవం నిర్వహించు తేదీలు, ఉత్సవ కమిటీ అధ్యక్షుల పేరు, ఫోన్ నెంబర్ తెలుపుతూ ఈ క్రింది నిబంధనలు అనుసరించి తాత్కాలిక అనుమతి మంజూరు పొందాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఎడల ఇట్టి అనుమతి రద్దు చేయబడుతుందన్నారు.గణేష్ మండపాలలో ప్లాస్టిక్ పూర్తి నిషేధం ఉంటుందని, మట్టి విగ్రహాల ఏర్పాటును ప్రోత్సహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వారు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందాలని, విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, సౌండ్ సిస్టం, మైకులను ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ శాఖ వారి అనుమతులు ఉండాలని,డీజే సౌండ్ లకు అనుమతి లేదని, గణేష్ మండపాల వద్ద బూర మైకుల కు అనుమతి లేదని, కేవలం రెండు సౌండ్ బాక్స్ లకు మాత్రమే అనుమతించబడుతుందన్నారు.బాణాసంచా పూర్తిగా నిషేధించారని,అదేవిధంగా గణేష్ మండపాల ఏర్పాటు చేసే కార్యక్రమంలో రోడ్లు బ్లాక్ కావటం, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, కమిటీ వారిదే పూర్తి బాధ్యత అన్నారు. గణేష్ మండపాల వద్ద ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటర్ డ్రమ్ములు మరియు సాండ్ బకెట్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద రాత్రి సమయంలో కచ్చితంగా ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా కాపలా ఉండాలని, వారి ఫోన్ నెంబర్ లను కూడా తెలపాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వాటిని కూడా ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ నిమజ్జనం తేదీ, నిమజ్జనం స్థలం కచ్చితంగా తెలపాలన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో రోడ్డు మీద వెళ్ళు అత్యవసర వాహనాలకు తప్పనిసరిగా దారి ఇవ్వాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు విజయవంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.

## వినాయకపురంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని వినాయకపురం, తిరుమలకుంట గ్రామాలలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట సిఐ పింగళి నాగరాజు హాజరై ఎకో ఫ్రెండ్లీ మట్టి గణనాథుడి విగ్రహాలను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసహజమైన రంగులతో చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 17 ఏళ్లుగా ప్రతి ఏటా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ గొప్ప విషయం అని ప్రశంసించారు. సమాజ హితం కోరే కార్యక్రమాలు చేపడుతున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం సిబ్బందిని సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు శీమకుర్తి రవి కిరణ్, శీమకుర్తి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, బిర్రం వెంకటేశ్వరావు, ప్రసాద్, మురళి, రాజేష్, పొట్ట రాజులు తో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# విశ్వమాత మదర్ థెరీసా

ప్రేమకు ప్రతిరూపం…
దీనుల దేవత మదర్ థెరీసా

సేవకు మారుపేరు, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరీసా

సాక్షాత్తు మదర్ థెరిసా రూపాని ప్రతిబింబించిన విద్యార్థినిలు

మదర్ థెరీసా 115 వ జన్మదిన వేడుకలు నిర్వహించిన సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం

విద్యార్థిని విద్యార్థులతో కలిసి మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 లోకల్ గైడ్: మదర్ థెరిసాను ప్రపంచం మొత్తం విశ్వమాత గా భావిస్తారని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి అన్నారు. మంగళవారం నాడు దీనుల దేవత ప్రేమకు ప్రతిరూపమైన నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా 115 వ జన్మదిన వేడుకలను సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల పాఠశాల యాజమాన్యం సమక్షంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి మాట్లాడుతూ శాంతి,సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరిసా అని ఉషారాణి అన్నారు. మదర్ థెరిసా దీనుల పాలిట దేవతగా నిలిచారని ఉషారాణి మదర్ థెరిసాను కొనియాడారు. జాతి, వైశ్యామ్యాలు లేకుండా దీనులకు అండగా నిలిచిన మాతృమూర్తి అని ఆమె అన్నారు. మనుషులలోనే దేవుడిని చూసిన వ్యక్తి మదర్ థెరిసా అని ఉషారాణి అన్నారు. నిస్సహాయులకు నిరంతరం సహాయం అందించి విశ్వమాతగా నిలిచారని, ఆమె సేవలు చిరస్మరణీయమని ఉషారాణి అన్నారు. దేవుళ్లను పూజిస్తారు కొలుస్తారు కానీ వారి కళ్ళ ముందు బాధపడే అభాగ్యులు, నిరాశ్రయులు, అనాధలు, జబ్బుతో ఉన్న వారిని గురించి పట్టించుకునే వారు చాలా తక్కువగా ఉంటారని ఉషారాణి అన్నారు. ఆధ్యాత్మికత మనకు ఆత్మే పరమాత్మ అని బోధిస్తుందని భక్తితో కొలిచే భగవంతుడిని అంతట చూడగలగాలి అన్నారు. మానవసేవే మాధవ సేవ అని , సాటివారికి సహాయపడి మానవత్వం కలవారుగా నిరూపించుకున్న వారే మహనీయులవుతారని ఆమె అన్నారు. అలాంటి మహనీయుల జాబితాలలో ఒక గొప్ప స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి మదర్ థెరిసా అన్నారు. అభాగ్యుల సేవే తన లక్ష్యమని, దీనులకు సేవ చేయాలని తన సొంత నేలను వదిలి వచ్చిందని మదర్ థెరిసా ను కొనియాడారు. కాటన్ చీర కట్టి భారతీయ పౌరసత్వం స్వీకరించి మురికి వాడలో ప్రవేశించి మోతీ జిల్ లో ఒక పాఠశాలను స్థాపించిందని ఉషారాణి తెలిపారు. నిరాశ్రయులు, కుంటివారు, కుష్టివారు, ప్రేమించబడని వారు, సమాజం నిరాకరించబడిన వారు, భారమైన వారు మొదలైన వారిందరిని జాగ్రత్తగా చూసుకోవడమే ఆమె కర్తవ్యం గా భావించిందని ఉషారాణి తెలిపారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు శాంతినగర్ అనే పేరుతో ధర్మశాలను ప్రారంభించారని ఆమె తెలిపారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు, అనాధ పిల్లలకు, సేవలందించినందుకు గాను ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో మదర్ తెరిసా ఐదో స్థానంలో నిలిచారన్నారు. నేటి సమాజం మదర్ థెరిసా నుండి సేవా దృక్పథం అలవర్చుకొని ముందుకు సాగాలని, అంతేకానీ ప్రచారాలు, ప్రశంసల కోసం చేసే పనులను పుణ్య కార్యాలు అనిపించుకోవాలని ఉషారాణి అన్నారు. ఏ చిన్న సేవ అయినా నిస్వార్ధంగా చేయడం చాలా ముఖ్యమని ఉషారాణి తెలిపారు. నేడు మదర్ థెరిసా జన్మదిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు మదర్ థెరిసాలా చక్కగా తయారై చూపరులను ఆకట్టుకున్నారు. అంతేకాక మదర్ థెరిసా చేసిన సేవలను విద్యార్థినిలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నేటి సమాజం నిస్వార్థం లేని సేవతో ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు



# మహిళా, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ :జిల్లాలో మహిళా, శిశు సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, సంపూర్ణ లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు, సిబ్బంది ఖాళీలు, సొంత భవనాల నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. చిన్నారుల కోసం



అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నందున మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టిని కేంద్రీకరించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన వారికి వైద్య సేవలు, అదనపు పోషకాహారం వంటివి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉంది, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీ.హెచ్.సీలకు రెఫర్ చేయాలని సూచించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ, ప్రతి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలన్నారు. విద్య, వైద్యారోగ్యం తదితర శాఖలతో సమన్వయం పెంపొందించుకుని, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు.కాగా, జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె భారం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న వారి వివరాలతో కూడిన జాబితాను సమర్పించాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు సంపూర్ణంగా అమలు జరగాలని, పోషణ్ అభియాన్ ను సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# బహరేన్ జైలు నుంచి ఐదుగురిని విడిపించండి

### నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే విజ్ఞప్తి

### సీఎం ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన బాధితుల కుటుంబాలు



నిజామాబాదు ,లోకల్ గైడ్ : బతుకు దెరువు కొరకు వెళ్లి బహేరాన్ దేశం జైలులో ఉన్న బాధితులను విడిపించాలని నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ . భూపతి రెడ్డి కోరారు . అక్కడి జైలులో మగ్గుతున్న వారిలో ముగ్గురు నిజామాబాద్, ఒకరు జగిత్యాల, మరొకరు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు అని తెలిపారు .బహరేన్ లో రెండేళ్ళ జైలుశిక్ష విధించబడిన ఐదుగురు తెలంగాణ కార్మికుల కుటుంబ సభ్యులలో నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు తో కలిసి సహాయం కోసం మంగళవారం హైదరాబాద్ లోని ‘సీఎం ప్రవాసీ ప్రజావాణి’ ని ఆశ్రయించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా:ఆర్. భూపతి రెడ్డి సూచన మేరకు వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట అందరు ఒక ఉమ్మడి వినతిపత్రం అందచేశారు . తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బి ఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లు గల్ఫ్ కుటుంబాలను సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ వద్దకు తీసికెళ్లి సమస్య తీవ్రతను వివరించారు. వారి గోడు విన్న వెంటనే ఆమె సీఎంఓ లో కీలక అధికారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ వి. శేషాద్రి దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లారు. గల్ఫ్ కుటుంబాల వెంట బొజ్జ అమరేందర్ రెడ్డి, బషీర్ అహ్మద్, మోత్కూరి నవీన్ గౌడ్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు. గడువు తీరిన ఆహార ఉత్పత్తుల తేదీలను ఫోర్జరీ చేసి మార్చడం, నిల్వ, మార్కెటింగ్, అమ్మకం చేసిన ఆహార భద్రతా కేసులో ముగ్గురికి మూడేళు ,, 19 మందికి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంఘటన ఇటీవల బహరేన్ లో జరిగింది. వీరిలో నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంకు చెందిన నకిడి లింబాద్రి (డిచ్పల్లి), కర్రోల్ల లక్ష్మీనర్సింహ (మల్లారం), తిమ్మజడ సంతోష్ (తిర్మన్ పల్లి) , జగిత్యాల జిల్లాకు చెందిన గోవింద్ రాకేష్ (రత్నాపూర్), రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బంటు బాబు (కొండాపూర్) అనే ఐదుగురు యువకులు అక్కడి జైలులో ఉన్నారు. గోదాములో ఆహార ఉత్పత్తులపై లేబుళ్ల తొలగించి, కొత్త తేదీలతో స్టిక్కర్లు అతికించడానికి కంపెనీ యాజమాన్యం కార్మికులను ఉపయోగించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చెప్పినట్లు డ్యూటీ చేయడం, చేసే పని మంచో…చెడో అవగాహన లేకపోవడం, ప్రవాసీ కార్మికుల పాలిట శాపమైందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా జైల్లో ఉన్న కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని కోరారు. బహరేన్ లోని తెలంగాణ సామాజిక సేవకులు కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు. యజమాని ఒత్తిడి వలన అమాయకులైన కార్మికులు విధులు నిర్వర్తించిన విషయాన్ని గమనించాలని, ప్రత్యేక కేసుగా పరిగణించి వారికి “క్షమాబిక్ష” లభించేలా చూడాలని బాధితుల కుటుంబ సభ్యులు నకిడి గంగామణి (డిచపల్లి), కర్రోల్ల సరస్వతి (మల్లారం), తిమ్మజడ నర్సవ్వ (తిర్మన్ పల్లి), గోవింద్ విజయ (రత్నాపూర్), బట్టు స్నేహ (కొండాపూర్) లు కోరారు.

## సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంతటి విజయ్



లోకల్ గైడ్ ఆగస్టు 26 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్‌సూర్యాపేట: సూర్యాపేట బులియన్ మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన అంతటి విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆ సంఘ భవనంలో నిర్వహించిన ఎన్నికల కార్యక్రమంలో కార్యదర్శిగా మన్నెం సింహాద్రి, కోశాదికారిగా బూరె మదుసూదన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అంతటి విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపారులందరిని కలుపుకొని సంఘ పటిష్టతకు పాటుపడుతానన్నారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేసన్ ప్రముఖులు గునగంటి రాములు, అంతటి రాములు, అంతటి కృష్ణ, చీకూరి వెంకన్న, బత్తుల జాని, నారాయణదాస్ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో మహా గణపతికి మహా నీరాజనం



ఖమ్మం : లోకల్ గైడ్ : వినాయక చవితి పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వివిధ రూపాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారుచేసి విగ్రహాలకు శాస్త్రోచిత పూజలను నిర్వహించి, విద్యార్థులకు ప్రసాదాలను అందజేసారు. విద్యార్థులకు ఎకో ఫ్రెండ్లీ గణేశ విశిష్టతను తెలిపేలా కరపత్రంను పంచారు. తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ఎకో ఫ్రెండ్లీ గణేశ కాంపిటీషన్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆరాధన అంటే విఘ్నేశ్వరుని రూపంలోని ప్రత్యేకతలు అర్థం చేసుకొని మానవులు దానికి అనుగుణంగా జీవనము కొనసాగించాలని తెలియజేస్తూ విగ్నేశ్వరుని రూపంలో ఏనుగు తల బుద్ధి బలానికి పెద్ద బొజ్జ సృష్టి యోగ రహస్యాలు కలిగిన స్థానం చిన్ని కన్నులు తీక్షణమైన దృష్టికి పెద్ద చెవులు చక్కని మాటలు వినడానికి నాలుగు భుజాలు చతుర్విధ పురుషార్థాల సాధనకు మూషిక వాహనం కోరికలను అదుపులో ఉంచుకోవడానికి చిహ్నాలు అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల భక్తికి బుద్ధి బలానికి అద్భుతమైన కార్యశక్తికి విగ్నేశ్వరుడు చిహ్నమని వినాయక నవరాత్రులు అంటే కేవలం ఉత్సవం కాదని అది మానవ జీవనానికి పరిణామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణేశుని స్మరిస్తూ భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ మరియు నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సీ ఆర్ వో కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రివేణిలో గణనాథుడు కొలువుదీరెను





లక్ష్మీదేవిపల్లి(లోకల్ గైడ్): స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో ముందస్తుగానే జ్ఞానానికి ప్రతీక విఘ్నహర్త అయినటువంటి గణనాథుడి పూజలో భాగంగా గ్రీన్ గణేశా నినాదంతో ప్రకృతి పరిరక్షణే పరమార్ధంగా విద్యార్థులు రూపొందించిన గణనాథుడి రూపాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ డా,,గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన గణనాథుడు విగ్రహాలు మట్టి, ఆవుపేడ, పచ్చికొబ్బరి చిప్పలు, కాగితము గుజ్జు వంటి సహజసిద్ధమైన, సులభంగా కరిగిపోయే పదార్థాలతో తయారుచేయబడతాయి అని తెలిపారు. మధర్ థెరిస్సా 115వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి దయామయి స్మృతికి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి త్రివేణి విద్యాసంస్థల డా,, గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మధర్ థెరిస్సా సేవాగుణాన్ని అందరూ అలవర్చుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు

## పర్యావరణ హితం కోరుతూ మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన క్రెడాయి వరంగల్...

### అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): సమాజం ప్లాస్టిక్ లేని గణేష్ చతుర్థి నిర్వహించుకోవాలని సదుద్దేశంతో వరంగల్ క్రెడాయి వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజు హనుమకొండ లోని కార్యాలయం ఎదురుగా ఉచితంగా మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గణపతి ఆదిదేవుని పూజతో పాటు ప్రకృతిని కాపాడుట మన అందరి బాధ్యత, కర్తవ్యం అని మట్టి విగ్రహాలు పర్యావరణహితమును కోరుతున్నట్టు, మట్టి వనరులను కాలుష్యం నుండి కాపాడతాయని ప్లాస్టిక్ ఆస్తిక్ తో చేసిన విగ్రహాలు పర్యాయనికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని అందుకే క్రెడి వరంగల్ సమాజ బాధ్యతగా మంగళవారం రోజు మట్టి వినాయకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు సత్యనారాయణ రెడ్డి ,చైర్మన్ ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి వైస్ ప్రెసిడెంట్ జి రాజేందర్ రెడ్డి రజనీకాంత్ రెడ్డి, ట్రెజరర్ వరుణ్ అగర్వాల్ మెతుకు రాజ్ కుమార్ మహిళా కార్యవర్గ సభ్యులు యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

లోప పోషణ కలిగిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనుల పురోగతి, చిన్నారుల విద్య ఆరోగ్యం పై అధికారులతో సమీక్ష





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి,హనుమకొండ : అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర పనుల గురించిన వివరాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు మంజూరై ఇంకా మొదలు పెట్టని కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈజీఎస్ పథకం కింద కొత్త భవనాల నిర్మాణాలు మొదలుపెట్టనిచోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. వరద నష్టం కారణంగా అంగన్వాడి కేంద్రాల భవన మరమ్మత్తు పనులు మంజూరైన కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులు, ఆయా సెక్టార్ల పరిధిలో ప్రయివేట్ పాఠశాలల్లో ప్రీ స్కూల్ చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్నారులు బరువు పెరగడానికి ఎలాంటి సదుపాయాలను కల్పిస్తున్నారు, తదితర వివరాలను డిడబ్ల్యువో, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన మూడు నెలల పూర్తి సమాచారంపై నివేదికను అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవల రికార్డుల నిర్వహణ సరిగ్గా నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. ఈసీసీ ఈ విధానంలో సిలబస్, టైం టేబుల్ ను అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతినెల సామ్, మామ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బాలింతలకు ఆరు నెలల వరకు ఐరన్ పోలిక్ మాత్రాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అంగన్వాడి కేంద్రాల పనితీరును తెలియజేసే విధంగా గ్రేడింగ్ ఇవ్వాలన్నారు. లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో వైద్య సేవలను అందించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా ప్రీ స్కూల్ చిన్నారుల అభివృద్ధి పరిశీలన చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సిడిపిఓలు విశ్వజా, స్వాతి, స్వరూప, పోషన్ అభియాన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా కమిటీ ఎన్నిక



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని డికె బంగ్లాలో మంగళవారం బీజేపీ జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ప్రకటించారు. నియామక పత్రాలను బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధా రెడ్డి అందజేసి శాలువతో సత్కరించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా సి.రాజేష్ అయ్యా , జి వెంకటేశ్వర్ రెడ్డి, ఎం. నల్లారెడ్డి, మధుసూదన్ గౌడ్, ఎల్. అనసూయమ్మ, ఎస్. సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలుగా రవి కుమార్ ఎక్బోటే, కే.కే.రెడ్డి, శ్యామ్ సుందర్ రావ్, జిల్లా సెక్రెటరీగా పి. స్వప్న , డి. నాగరాజు, సుధాకర్ యాదవ్, బాలేశ్వర్ రెడ్డి,సీ. మంజుల పద్మజ, హె చ్.తిమ్మన్న, ట్రెజరర్ గా మీర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా మీడియా ఇంచార్జ్ గా తెలుగు కేశవ్, ఆఫీస్ సెక్రెటరీ దేవన్న, సోషల్ మీడియా ఇంచార్జ్ వేణు గోపాల్, ఐటీ సెల్ కన్వీనర్ గా వినిత్ ను నియమించారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి జిల్లా పదాధికారుల బాధ్యత కీలకమన్నారు. ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పరచుకోవడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసే బాధ్యత జిల్లా కమిటీ దే అని అన్నారు. పార్టీలో కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం, వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, బిజెపి నాయకులు హాజరయ్యారు

## నేటి నుండి11 రోజుల దీక్ష ప్రారంభం శ్వేతార్క మూల గణపతి మాలధారణ, దీక్షలు




బిహనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): జై గణేశ్ జై మాధవానంద జై అనంతానంద 11 రోజుల గణపతి దీక్షలు నేటి నుండిభక్తులు గణపతి దీక్ష తీసుకొని సంకల్ప కార్యసిద్ధి పొందగలరు. గణపతి దీక్షా సామగ్రి భక్తుల సౌకర్యార్థం దేవాలయ విక్రయశాలలో లభించును కావలసిన వారు ముందుగా సంప్రదించండి. దేవాలయ సమాచార కేంద్రం 9347080055పూజా సామగ్రి ఇన్‌చార్జి:. అరుణ్ రెడ్డి 099086 29558శ్వేతార్క మూల గణపతి దేవాలయం, కాజీపేట, నిర్వాహకులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టి కొరకు అహర్నిశలు కృషి చేసిన శ్రీనివాసరావును సన్మానించిన బీర్కూర్ మాజీ ఎంపీటీసీ

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కొర్రి సుధాకర్ యాదవ్ ఎంపీటీసీల సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎలమంచిలి శ్రీనివాసరావు ని ఆయన నివాసం వర్నిలో కలిసి, సోమవారం రోజున సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ 40సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టి కొరకు అహర్నిశలు కృషిచేసి, ఎవరు లేని సందర్భంలో కూడా కాంగ్రెస్ పార్టీని తన భుజస్కందాలపై మోశారని, వ్యక్తి గతంగా, రాజకీయంగా తన ఎదుగుదలకు ఎలమంచిలి శ్రీనివాస్ ఎంతో కృషి చేశారని, తమ ఆదరణ ఎప్పటికి ఇలానే ఉండాలని, అదే ఉద్దేశంతో ఆయనను వర్నిలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి, పూలబోకె అందించడం జరిగిందని సుధాకర్ యాదవ్ తెలిపారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ద్వితీయ, తృతీయ బహుమతులు గెల్చుకున్న ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు

ఆగస్టు 27:గాంధారి మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ద్వితీయ తృతీయబ హుమతులు గెలుచుకున్నట్లు పాఠశాలప్రిన్సిపల్ మహేందర్ తెలిపారు కామారెడ్డి జిల్లా స్థాయిలో ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని బహుమతులు గెలుచు కున్నారు జిల్లా స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల బృందం అభినందించారు

## శ్రీనివాసరావును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొర్రి శివయాదవ్, డాక్టర్ బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు మేకల రాములు ఎంపీటీసీల సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు ని ఆయన నివాసం వర్నిలో సోమవారం రోజున సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టి కొరకు అహర్నిశలు కృషిచేసి, ఎవరు లేని సందర్భంలో కూడా పార్టీని తన భుజస్కందాలపై మోశారని, అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టి తీవ్ర అన్యాయం చేసిందని, బాన్సువాడ నియోకజ వర్గ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీలో చేరుతాననడం, ఈనెల 28న తెలంగాణ భవన్ లో కేసీఆర్, కేటీఆర్ గార్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో శ్రీనన్న గారు చేరుతున్న శుభ సందర్భంగా తమ పార్టీకి, బిఆర్ఎస్ నాయకులకు ఆనందకరమని సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి, పూలబోకె అందించడం చేయడం జరిగిందని, సర్వేలన్నీ చెప్పినట్టు బాన్సువాడ బై ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ విజయడంక మోగించడం ఖాయమని వారు తెలిపారు

## అధ్వానంగా మారిన ఈస్ట్ కోస్ట్ మెరైన్ ప్రోడక్ట్ కంపెనీ

నిజాంపట్నం మండలం దిండి పంచాయితీ పరిధిలో ఈస్ట్ కోస్ట్ మెరైన్ ప్రోడక్ట్ కంపెనీ (అనాధరైజుడ్) తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు వాళ్లు ఏపీ నిజాంపట్నం మండలంలో లోకల్ లో ఒకరిద్దరిని పార్టనర్లుగా చేసుకొని చిన్నచిన్న గ్రామాలైన ఏమి లేని వారి పాలెం, పరిష వారి పాలెం మధ్యలో చాలా దగ్గరగా ఫ్రాన్స్ వేస్ట్ సేకరించి పౌడర్ చేసే కంపెనీని ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ యాజమాన్యం లోకల్ గ్రామాల వాళ్లకు దడిచి కంపెనీలో ఉన్న పరాయి రాష్ట్రాలకు సంబంధించిన లేబర్స్ కు గాని కంపెనీలో పనిచేస్తున్న వర్కర్స్కు గాని సూపర్వైజర్ గా పనిచేస్తున్న వాళ్ళ మనిషిని కొట్టిన అతనికి కూడా ను సెక్యూరిటీ గార్డులకు కూడా డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి గాన కంపెనీలో ఎలాంటి సేఫ్టీ ఇవ్వటంలో యాజమాన్యం లోపించింది. రాష్ట్రంలో గవర్నమెంట్ మారినప్పుడల్లా అధికారములో ఏ గవర్నమెంట్ ఉన్న వాళ్లకు సంబంధించిన మనుషులు కంపినీపై ఎగబడి మా ఊర్ల పైకి చండాలమైన వాసన వస్తుంది మీరు కంపెనీ ఆపుతారా లేదా అని కంపెనీలోకి ప్రవేశించి కంపెనీలో పనిచేస్తున్న వర్కర్లని డ్రైవర్ని సెక్యూరిటీ గార్డులను కొట్టిపోతున్న కంపెనీ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఈస్ట్ కోస్ట్ మెరైన్ ప్రోడక్ట కంపెనీలో ఇలా జరుగుతుంటే మండలంలో ఉన్న మండల అధికారులు గానీ మండల రెవెన్యూ అధికారులు గానీ లేబర్ అధికారులు కానీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు గానీ పంచాయతీ అధికారులు పొల్యూషన్ బోర్డ్ అధికారులు నాయకులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు పర్యవేక్షణ చేయకుండా ఉంటున్న విధానం చూసి దిండిలో ఉన్న ఏడు గ్రామాల ప్రజలు వాపోతున్నారు .అధికారులు నాయకులు వెంటనే స్పందించి పరాయి రాష్ట్రాల నుంచి వచ్చిన లేబర్స్ ని కంపెనీలో పనిచేస్తున్న వర్కర్స్ కి సేఫ్టీ కల్పించాలని యాజమాన్యంపై చర్యలు తీసుకుంటారని భావిస్తున్నాము. పనికిమాలిన యాజమాన్యం పిరికి యాజమాన్యం కంపెనీలో గొడవలు జరిగి వర్కర్స్ ను కొట్టి వెళ్తున్న ఎలాంటి చర్యలు చేసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు హైదరాబాదులో కూర్చొని సోజ్యం చూస్తున్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఎమ్మెల్యే, రాష్ట ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ ఎం.శిరీషదేవి విజయ్ భాస్కర్.

ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు అరకు, పాడేరు సహా అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వర్షాల కారణంగా జలప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండొచ్చన్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర కారణాలు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు వర్షాల సమయంలోపొంగిపొర్లే వాగులు,వంతెనలు దాటకుండా ఉండాలన్నారు విద్యుత్ తీగలు, పెద్ద చెట్లు దగ్గరగా వెళ్లరాదాని సూచించారు అలాగే కాచి చల్లార్చిన నీటిని తాగాలని కోరారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499